RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి | సంపుటి : 2 | సంచిక : 150 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | గురువారం, నవంబర్, 28, 2024 | పేజీలు : 8 వెల : రూ.4/-
MALKAJGIRI | VOLUME : 2 | ISSUE NO : 150 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Thursday,November,28 ,2024 | PAGES : 8 RS : 4 /-



ఇజ్రాయిల్-హిజ్బుల్లా మధ్య

కాల్పుల విరమణకు

## ఆమోదం

**ఢిల్లీ,:**అమెరికా మధ్యవర్తిత్వంతో ఇజ్రాయిల్, హిజ్బుల్లా కాల్పుల విరమణ ఒప్పందాన్ని అంగీకరించాయి. ఇజ్రాయిల్ -హిజ్బుల్లాల మధ్య కాల్పుల విరమణ బుధవారం తెల్లవారుజామున నుండి అమల్లోకి వచ్చింది. యునైటెడ్ స్టేట్స్, ఫ్రాన్స్ మధ్యవర్తిత్వం చేసిన ఒప్పందాన్ని ఇరుపక్షాలు అంగీకరించాయని అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ తెలిపారు. గత సంవత్సరం గాజా యుద్ధంతో చెలరేగినప్పటి నుండి వేలాది మందిని పొట్టనపెట్టుకున్న ఇజ్రాయెల్-లెబనీస్ సరిహద్దులో వివాదానికి ముగింపు పలకడానికి ఈ ఒప్పందం ఉపయోగపడుతుందని తెలిపారు.



4 జిల్లాల్లో ఆరెంజ్

## అలెర్ట్

10కి పడిపోయిన ఉష్ణోగ్రతలు

హైదరాబాద్,తెలంగాణ దిశ : చలితో తెలంగాణ గజగజ వణికిపోతోంది. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పడిపో తున్నాయి. 4 జిల్లాల్లో 10 డిగ్రీల లోపే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరో రెండు రోజులు ఇదే పరిస్థితి ఉండొచ్చని వాతావరణ శాఖ హెచ్చరించింది. పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. తెలంగాణలో ఉష్ణోగ్రతలు మరింత తగ్గాయి. నాలుగు జిల్లాల్లో 10 డిగ్రీల లోపే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌లో అత్యల్పంగా 8.3 డిగ్రీల సెల్సియస్ నమోదయింది. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 8.8 డిగ్రీలు నమోదయింది. సంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లోని కొన్ని మండలాల్లో 10 డిగ్రీల లోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రంగారెడ్డి, కామారెడ్డి, వికారాబాద్, ఆసిఫాబాద్, నిజామాబాద్, సిరిసిల్ల, సిద్దిపేట, నిర్మల్, జిల్లాల్లోని పలు మండలాల్లో 11 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.



ఢిల్లీలో తీవ్రంగానే గాలి

## కాలుష్యం..

రాజధానిని కమ్మేసిన పొగమంచు

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్య తీవ్రత కొద్దిమేర తగ్గింది. ఇటీవలే కాలంలో ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలో ఏక్యూఐ లెవల్స్ 400కి పైనే నమోదైన విషయం తెలిసిందే. తాజాగా గాలి నాణ్యత సూచీ 300 నుంచి 400 మధ్యే నమోదవుతోంది. అయినప్పటికీ తీవ్రమైన కేటగిరీలోనే ఉంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. బుధవారం ఉదయం 7 గంటలకు ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 301గా రికార్డైంది.



పింఛన్ కోసం వృద్ధులు

## పడిగాపులు

- నాటి ప్రభుత్వంలో పింఛన్ వచ్చేది..
- కాంగ్రెస్ హయాంలో 20 దాటినా రాని పరిస్థితి
- ట్విటర్ వేదికగా విమర్శలు గుప్పించిన మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్,తెలంగాణ దిశ : మాజీ సీఎం కేసీఆర్ పాలనలో వృద్ధులు ఎవరి మీద ఆధారపడకుండా మందు బిళ్లలు, ఇంటి నిత్యావసరాలు పింఛన్ డబ్బులతో తెచ్చుకునేవారని, కానీ కాంగ్రెస్ పాలనలో అది సాధ్యం కావడం లేదని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ఏలుబడిలో వృద్ధులు పింఛన్ల కోసం పడిగాపులు పడుతున్నారన్నారు. నెలానెలా సరైన సమయంలో పింఛన్లు ఇవ్వకపోవడంతో వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలో నిత్యం ఎక్కడో చోట పింఛన్ల కోసం రోడ్డెక్కుతున్న ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శించారు.

తెలంగాణకు ఫ్యూచర్

## ప్లాన్

హైదరాబాద్,తెలంగాణ దిశ : తెలంగాణ అభివృద్ధిని స్పీడప్ చేసేందుకు రేవంత్ హయాంలోని ప్రజా ప్రభుత్వం వేగవంతమైన చర్యలు తీసుకుంటోం ది. ఇందులో భాగంగా హైదరాబాద్ 2050 పేరిట మాస్టర్ ప్లాన్ రూపొందిస్తోంది. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్య లను తొలగించేందుకు 2,232 కోట్లతో రాజీవ్ రహదారిపై ఎలివే టెడ్ కారిడార్, ?
1,580 కోట్లతో నాగ్‌పుర్ నేషనల్ హైవేపై డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాలకు సీఎం రేవంత్ భూమిపూజ చేశారు. ముఖ్యంగా మెహిదీపట్నం వద్ద స్కైవాక్ నిర్మాణానికి రక్షణ శాఖ పర్మిషన్ తెప్పించడం పెద్ద విజయంగా సీఎంవో పేర్కొంది. మెట్రో రెండో దశకు ఆమోదం..: 24,237 కోట్లతో మెట్రో సెకండ్ పేజ్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నగరం చుట్టూ ?18 వేల కోట్లతో ఆర్ఆర్ఆర్ (ఔటర్ రింగ్ రోడ్డు) నిర్మించనున్నారు. హెచ్‌సీఐటీఐ ప్రాజెక్టులో భాగంగా జీహెచ్ఎంసీ పరిధిలో రోడ్ల నిర్మాణానికి 8,996 కోట్లతో ప్రపోజల్స్ సిద్ధంచేసి 596 కోట్ల అంచనాలతో వరదనీటి కాల్వలను, కూడళ్లలో వర్షపు నీరు నిలవకుండా భూగర్భబావులను ఏర్పాటు చేస్తున్నారు. కేబీఆర్ పార్కు చుట్టూ 826 కోట్లతో ఆరు జంక్షన్లను డెవలప్?మెంట్? చేయనున్నారు. ?360 కోట్లతో మీరాలం చెరువు వద్ద 4 లేన్ల ఫ్లైఓవర్ నిర్మిస్తున్నారు.



-హైదరాబాద్-2050 టార్గెట్
- రేవంత్ సర్కార్ వేగవంతమైన అడుగులు
- మాస్టర్‌ప్లాన్ రూపొందిస్తున్న ప్రభుత్వం
- పాతికేళ్ల అవసరాలకు తగ్గట్టు చర్యలు
- హైదరాబాద్ దిశ మార్చేలా ఆలోచనలు
- రాజీవ్ రహదారిపై ఎలివేటెడ్ కారిడార్లు
- హైవేలలో డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్
- మెహిదీపట్నం వద్ద స్కైవాక్ నిర్మాణం.. పర్మిషన్ ఇచ్చిన రక్షణశాఖ
- మెట్రో రెండోదశ పనులకు ఆమోదం
- జీహెచ్ఎంసీ పరిధిలో మెరుగైన రోడ్లు
- కనీవినీ ఎరుగని రీతిలో ఫ్యూచర్ సిటీ నిర్మాణం
- మూసీ పునరుజ్జీవానికి వేగవంతంగా చర్యలు
- హైదరాబాద్ సిటీకి 20 టీఎంసీల గోదారి జలాలు
- గాంధీ ఐడియాలజీకి అనుగుణంగా బాపూఘాట్
- ఏడాది ప్రజా పాలన.. ప్రగతి పథంలో తెలంగాణ



ప్రధాని మంత్రి మోదీతో

## ఏపీ డిప్యూటీ సీఎం భేటీ

న్యూఢిల్లీ, నవంబర్ 27 : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బుధవారం న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. పార్లమెంట్‌లోని ప్రధాని కార్యాలయంలో దాదాపు అరగంట పాటు సాగిన ఈ సమావేశంలో ఏపీకి సంబంధించి పలు కీలక అంశాలపై ప్రధాని మోదీతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చర్చించినట్లు తెలుస్తుంది. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత.. తొలిసారి ఢిల్లీలో ప్రధానితో పవన్ భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టి అనంతరం ఇప్పటికే పవన్ ఓసారి ఢిల్లీ పర్యటనకు వచ్చిన విషయం విధితమే. ఇక ప్రధాని మోదీతో భేటీకి ముందు కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌తో సైతం పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. పవన్ వెంట ఎంపీలు వల్లభనేని బాలశౌరి, ఉదయ శ్రీనివాస్‌లు ఉన్నారు. ఇక పార్లమెంట్ భవనంలో ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి.. పవన్‌ను కలిశారు.



గులాబీ జెండా లేకుండా

## కవిత..

హైదరాబాద్,తెలంగాణ దిశ : బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ కుమార్తె కల్వ కుంట్ల కవిత తెలంగాణ బీసీ కమిషన్ ను కలిశారు. ఆమె పర్యటనలో ఎక్కడా బీఆర్ఎస్ నేతలు కనిపించలేదు. అలాగే బీఆర్ఎస్ కండువా లు కూడా. తెలంగాణ జాగృ తి పేరుతో ఆమె రాజకీయా లు చేస్తున్నారు. జాగృతిలో ఉన్న నేతలే ఆమె వెంట ఉన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం ఆమె చేస్తున్న పోరా టంపై బీఆర్ఎస్ సైలెంట్ గా ఉంది. ఇదొక్కటే కాదు.. నిమ్స్‌లో చికిత్స పొందుతు న్న వాంకిడి ఆశ్రమ పాఠ శాల విద్యార్థిని కూడా బీఆర్ ఎస్ నేతలు లేకుండానే వెళ్లి పరామర్శించి వచ్చారు.



తిరుపతన్న బెయిల్ పిటిషన్
డిసెంబర్ 18వ తేదీకి వాయిదా

ఫోన్ ట్యాపింగ్ కేసులో బెయిల్ కోసం పోలీసులు

## విశ్వ ప్రయత్నాలు

న్యూఢిల్లీ: తెలంగాణ రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కేసు ఎంతటి దుమారాన్ని రేపిందో అందరికీ తెలిసిందే. ఈ కేసులో అరెస్ట్ అయిన పోలీసు అధికారులు బెయిల్ కోసం విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. అయితే వారికి ప్రతీసారీ నిరాశే మిగులుతోంది. ఈ కేసులో అరెస్ట్ అయిన పోలీస్ అధికారి తిరుపతన్న తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బెయిల్ కోసం అదనపు ఎస్పీ తిరుపతన్న సుప్రీం కోర్టులో వేసిన పిటిషన్‌పై బుధవారం విచారణ జరిగింది. దీనిపై కౌంటర్ దాఖలు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమయం కోరింది. దీంతో జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ కోటేశ్వర్ సింగ్‌ల ధర్మాసనం కౌంటర్ దాఖలుకు రెండు వారాల సమయం ఇస్తూ.. తదుపరి విచారణ డిసెంబర్ 18వ తేదీకి వాయిదా వేసింది.

తప్పు ఒప్పుకొని వెనక్కి తగ్గితే కిరీటం ఏమీ

## పడిపోదు..

సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ చురక

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** దిలావర్‌పూర్‌లో రైతుల దెబ్బకు దిగివచ్చిన సీఎం రేవంత్ రెడ్డి లగచర్లలో కూడా లెంపలేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వెంటనే లగచర్లలో అల్లుడి కోసం..ఆదానీ కోసం.. ఇండస్ట్రియల్ కారిడార్ ముసుగులో పెడుతున్న ఫార్మా, సిమెంట్ ఫ్యాక్టరీల ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.
అమాయకులైన గిరిజనుల భూములను దొంగచాటుగా బలవంతంగా లాక్కునే కుట్రలకు ఇప్పటికైనా తెరదించాలని కేటీఆర్ అన్నారు. అక్కడ శాంతిని నెలకొల్పాలని సూచించారు. ఢిల్లీలో రైతులసంఘటన శక్తిలోఉన్న బలం ముందు దేశ ప్రధాని కూడా చివరికివెనక్కి తగ్గిన చరిత్ర మన కళ్ల ముందు ఉందని తెలిపారు. అనాలోచిత నిర్ణయాలతో మొన్న లగచర్లలో లడాయికి కారణమైన రేవంత్ రెడ్డి..తన మొండి వైఖరి వల్లే నిన్న నిర్మల్‌లో ఇథనాల్ మంటలను రాజేశారని పేర్కొన్నారు.

# యాదగిరిగుట్టలో గాంధీ సుస్థిర విజ్ఞాన జాతీయ సదస్సును విజయవంతం చేయాలి

## గాంధీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి, సదస్సు కన్వీనర్ పడమటి పావనిరెడ్డి



**హైదరాబాద్, తెలంగాణ దిశ :**గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 22వ తేదీన యాదగిరిగుట్టలోని రెడ్ల సంక్షేమ సంఘం హాల్ లో జాతీయస్థాయి "గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు -2024" ను విజయవంతం చేయాలని గాంధీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి, సదస్సు కన్వీనర్ పడమటి పావనిరెడ్డి కోరారు. బుధవారం బంజారాహిల్స్ లోని మంత్రుల నివాసంలో జరిగిన గాంధీ సంస్థల ముఖ్యుల సమావేశంలో వారు మాట్లాడుతూ గాంధీజీ 100 సంవత్సరాల క్రితం ప్రవచించిన అంశాల్ని ఐక్యరాజ్యసమితి 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలుగా గుర్తించి ప్రపంచ ప్రగతి కోసం 2030 నాటికి సాధించాలని ప్రకటించిందన్నారు. ఈ లక్ష్యాలను గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన ప్రతిష్టాన్ గత దశాబ్దా కాలంగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలలోకి తీసుకు వెళ్తుందన్నారు. అవగాహన సదస్సులు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆచరించేలా కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే ఈ సదస్సులో గాంధీ సూచించి ఆచరించిన విజ్ఞానాన్ని ముఖ్యంగా సుస్థిర విద్య, సుస్థిర ప్రకృతి వైద్యం, సేంద్రీయ వ్యవసాయం, గ్రామీణ పరిశ్రమలు, సుస్థిర ఇంధన వనరులు, పర్యావరణం, సుస్థిర క్రీడలు, మహిళా సాధికారత నీటి సంరక్షణ అంశాలపై సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. దీనికి అనుగుణంగా విజ్ఞానాన్ని స్టాల్స్ ద్వారా ప్రదర్శిస్తూ గాంధీ ఫోటో గ్యాలరీ, చరక ప్రదర్శన, గ్రామ నిర్మాణ ఇంజనీర్ల ప్రదర్శన, పురాతన, ఆధునిక వ్యవసాయ పనిముట్ల ప్రదర్శన, ప్రకృతి వ్యవసాయదారుల పంటల ప్రదర్శన, ఎద్దు గానుగ ప్రదర్శన, మల్కంగేమ్, యోగా ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. వీటితో పాటు ఈ కార్యక్రమంలో సుమారు పది రాష్ట్రాల నుండి సేంద్రియ వ్యవసాయం, సమీకృత వ్యవసాయం చేస్తూ వ్యవసాయ రంగానికి కృషి చేస్తూ భూమిని సంరక్షిస్తూ రానున్న తరాలకు పవిత్రమైన పుడమిని అందించే ఉత్తమ రైతు దంపతులకు సుమారు 115 మందికి పుడమి పుత్ర అవార్డులు అందజేస్తామన్నారు. అదే విధంగా వ్యవసాయ అనుబంధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న వ్యవసాయ రంగ అధికారులకు, శాస్త్రవేత్తలకు, వైద్యులకు, జర్నలిస్టులకు, ఎఫ్ పిఓలకు కిసాన్ సేవారత్న అవార్డులను 35 మందుకి అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా వీరిని



సాంప్రదాయ పద్ధతిలో సత్కరించి, పూజిస్తామన్నారు. గాంధీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి ఆలోచనలతో వినూత్న రీతిలో రైతు దేవోభవ పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీమతి పడమటి పావని రెడ్డి కన్వీనర్ గా వ్యవహరిస్తారని వార్తలు తెలిపారు. ఈ సమావేశంలో చైర్మన్ డాక్టర్ గున్నా రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి, బుర్ర దశరథ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ మెరుగు మధు, వ్యవసాయ రంగ కన్వీనర్ శ్రీమతి పడమటి పావని, వైస్ ప్రెసిడెంట్ గాంధారి ప్రభాకర్, యువజన విభాగ రాష్ట్ర అధ్యక్షులు సంజయ్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రాంబాబు, ప్రతినిధులు మెరుగు సునీత చంద్రమోహన్, పాలకూర వెంకటేశ్వర్లు, డాక్టర్ మిరియాల దుర్గాప్రసాద్, వెంకన్న, బాలరాజు, చిరంజీవి నాయక్, సతీష్, పవన్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లాయిపల్లి బాధితులను ఆదుకోవాలి

## రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ను కోరిన ఎరుకల సంఘాలు



**హైదరాబాద్, తెలంగాణ దిశ :**భూదాన్ పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి బాధితులను ఆదుకోవాలని గిరిజన సంఘాలు బుధవారం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ను కోరారు. తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ, ఎరుకల ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కమిషన్ చైర్మన్ వెంకటయ్య సభ్యులు జిల్లా శంకర్ లకు ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ఆదివాసి ఎరుకల కుటుంబానికి చెందిన కూతాటి ప్రేమలత యాదగిరి దంపతుల గుడిసెను కూల్చేసి వారిపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధితులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు అదేవిధంగా ప్రభుత్వం ఆర్థిక సహాయంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఎరుకల సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఎందుకు సానుకూలంగా స్పందించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూతాడి రవికుమార్, ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ సదానందం, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కూతాడి సురేష్, కూతాడి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ కలలుగన్న సోషలిజం కోసం యువత, విద్యార్థులు ఆలోచించాలి

## భగత్ సింగ్ మేనల్లుడు ప్రొఫెసర్ జగ్మోహన్ సింగ్





**కుత్బుల్లాపూర్, తెలంగాణ దిశ :**భగత్ సింగ్ కలలుగన్న సోషలిజం కోసం యువత, విద్యార్థులు ఆలోచించాలని భగత్ సింగ్ మేనల్లుడు ప్రొఫెసర్ జగ్మోహన్ సింగ్ సూచించారు. బుధవారంకుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాంధీనగర్, జగద్గిరిగుట్ట, మక్దూమ్ నగర్ భగత్ సింగ్ మార్గ్ లలో ఉన్న భగత్ సింగ్ విగ్రహాలకు పూలమాలలు వేసి షాపూర్ నగర్ విన్ ప్యాలస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. భగత్ సింగ్ చిన్నతనంలోనే స్వతహాగా చదివి ఆలోచించే గుణం కలిగి ఉన్నారని అన్నారు. సమాజంలో %శ్రీ% జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ వాటికి శాస్త్రీయమైన సమాధానాలు రాబట్టే వారిని చెప్పారు. జీవితంలో ఎవరు చేయని సాహసాన్ని చేసి ఈ దేశ స్వతంత్రం కోసం అసువులు అన్నారు. చుట్టూ ఉన్న సమాజాన్ని చూసి అప్పటికే ఉన్న మత, కుల, లింగ భేదాలు మనుషులను విభజించటానికే ఉపయోగపడతాయని, అలాంటి విభజన ఉండొద్దు అంటే ఈ దేశంలో అందరూ సమానమనే భావన తీసుకురావాలనే ఉద్దేశంతో 17 సంవత్సరాల వయసులోనే నౌజవాన్ సభ ఏర్పాటు చేసి ప్రజలు కులం, మతం అనే అభిప్రాయాల నుండి దూరం ఉండాలని,శాస్త్రీయమైన విద్యను అభ్యసించాలని కోరారని అన్నారు. ఈ సందర్భంగా గాంధీనగర్ లో ఠాగూర్ పాఠశాల విద్యార్థులు ఘనస్వాగతం పలకగా, జగద్గిరిగుట్ట భగత్ సింగ్ మార్గ్ లో సిపిఐ నాయకులు విన్ పాలస్ ఫంక్షన్ హాల్లో నేతాజీ విద్యార్థులు స్వాగతం పలికారు. సంఘమిత్ర, పటేల్, ఫ్రీడమ్, నాగార్జున, సాధన, బాపూజీ పాఠశాల విద్యార్థులు దేశభక్తి గేయాలపై నృత్యాలు చేసారు. పోటీలో గెలిచిన వారికి బహుమతులు అందచేశారు. ప్రజానాట్యమండలి అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఉప్పలయ్య, జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, భాస్కర్ బృందం,వెంకటాచారి బృందం దేశభక్తి పాటలు పాడి విద్యార్థుల్లో ఉత్తేజని నింపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యవర్గ సభ్యుడు కిషన్, జనవిజ్ఞాన వేదిక నాయకులు వరప్రసాద్,రాష్ట్ర నాయకులు ఏసురత్నం, మహిళా సమాఖ్య నాయకురాలు హైమావతి, మండల కార్యదర్శులు శ్రీనివాస్, కృష్ణ, సత్య ప్రచారక్ మోహన్ బైరాగి, డాక్టర్ రోష్ని,డాక్టర్ సోము మర్ల, డాక్టర్ జతిన్, రచయిత దీవికుమార్, సహాయ కార్యదర్శి దుర్గయ్య, కార్యవర్గ సభ్యులు సధనంద్, రాములు, సి. వెంకటేష్, సహదేవ్ రెడ్డి, కె. వెంకటేష్,నర్సింహ రెడ్డి, రాంరెడ్డి, బాలరాజ్,రమేష్, దావీద్, వాసు, సామెల్, రవి, నాగప్ప, సాయిలు, ఇమమ్, బాలాజీ, కనకయ్యలు పాల్గొన్నరు. ఈ కార్యక్రమ నిర్వాహకులు అఖిల భారత యువజన సమాఖ్య అధ్యక్ష,కార్యదర్శులు సంతోష్ వెంకటేష్ లు నాయకత్వం వహించి వందన సమర్పణ చేశారు.

# ప్రగతి నగర్ స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పించాలి



**కుత్బుల్లాపూర్, తెలంగాణ దిశ :**ప్రగతి నగర్ స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఎం నేతలు కోరారు బుధవారం స్మశాన వాటికను వారు సందర్శించారు. ఈ సందర్భంగా బాచుపల్లి సిపిఎం మండల కార్యదర్శి బి. వెంకట్రామయ్య మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పడి సుమారు ఐదు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ స్మశాన వాటిక అభివృద్ధికి ఇలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల స్మశాన వాటిక చెత్త డంపింగ్ యార్డ్ గా తయారయ్యిందన్నారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ సాబీర్ అలీ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బాచుపల్లి మండల నాయకులు ఎం చంద్రశేఖర్, బాల వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు సంతోష్, స్థానిక సిపిఎం నాయకులు జి వెంకటరాజ్యం,అక్బర్ అలీ ఖాన్, ఎస్ ప్రభాకర్, వి వి రావు, శ్రీనివాస్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు 2024 గోడ పత్రిక ఆవిష్కరణ

## సదస్సును విజయవంతం చేయాలి

## ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదవ్



**హైదరాబాద్, తెలంగాణ దిశ :**గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో డిసెంబర్ 22న యాదగిరిగుట్టలోని తెలంగాణ యాదాద్రి రెడ్ల సంక్షేమ సంఘం హాల్ లో నిర్వహించ తలపెట్టిన జాతీయ స్థాయి గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు 2024 గోడ పత్రికను హైదరాబాద్ మినిస్టర్స్ క్వార్టర్స్ లోని తమ కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇతర ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ గాంధీ 100 సంవత్సరాల క్రితం స్వదేశీ విజ్ఞానంతో స్వాలంబన దిశగా, స్వాభిమానంతో గ్రామ ప్రజలు అన్ని రంగాలలో జీవించాలని తమ యొక్క విజ్ఞానాన్ని ఆచరించి పుస్తకాల ద్వారా మనకు అందించాడు. అట్టి విజ్ఞానాన్ని అందిపుచ్చుకొని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సంస్థ వ్యవసాయదారులకు ముఖ్యంగా ప్రకృతిని పరిరక్షించి, ప్రజల ఆరోగ్యం కాంక్షించే విధంగా సేంద్రీయ వ్యవసాయం చేస్తున్న 115 మంది రైతు దంపతులకు ఉడమి పుత్ర అవార్డులు, వ్యవసాయ రంగానికి సేవలు అందిస్తున్న వైద్యులకు, అధికారులకు, శాస్త్రవేత్తలకు, జర్నలిస్టులకు కిసాన్ సేవా రత్న పురస్కారాలు అందించడం అభినందనీయమని, గాంధీ విజ్ఞానం లో భాగంగా సుస్థిర విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రామీణ పరిశ్రమలు, ఇంధన వనరులు, పర్యావరణం పై ప్రజలకు క్షేత్రస్థాయిలో అర్థమయ్యే విధంగా ఏర్పాటు చేస్తున్న ప్రదర్శనను ప్రజలు సద్వినియోగపరచుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా గ్రామ స్వరాజ స్థాపన కొరకు స్వదేశీ విజ్ఞానంతో స్వాలంబన దిశగా ప్రజలు సుభిక్షంగా సుస్థిర అభివృద్ధితో శాంతియుతమైన సమాజాన్ని ఏర్పాటు కొరకుచేస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ఈనెల డిసెంబర్ 22న యాదగిరిగుట్టలో చేస్తున్న కార్యక్రమానికి ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చరక ప్రదర్శన, గ్రామ నిర్మాణ ఇంజనీర్ల ప్రదర్శన, మల్కంబ్ ,యోగా



ప్రదర్శన, పురాతన, ఆధునిక వ్యవసాయ పనిముట్ల ప్రదర్శన, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల, దేశి విత్తనాల, చిరుధాన్యాల ప్రదర్శన తోపాటు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ముద్రించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ప్రారంభించనున్నట్లు చైర్మన్ తెలిపారు . ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి, కార్యక్రమ కన్వీనర్ శ్రీమతి పడమటి పావని, రాష్ట్ర ప్రతినిధులు డాక్టర్ మెరుగు మధు, కాలసాని సంజయ్ రెడ్డి, గాలి రాంబాబు, బుర్ర దశరథ గౌడ్, మెరుగు సునీత చంద్రమోహన్, ఏలే బిక్షపతి, పి అర్దీప్ రెడ్డి, వాకిటి రామ్ రెడ్డి, బాలరాజు, మాటూరి అశోక్, పులి వెంకటేష్, ఎం అరుణ, సురేందర్, గాంధారి ప్రభాకర్, గూడూరు మదన్మోహన్, సిహెచ్. రాజకుమార్, కె. సుభాష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సిసిఎస్ కార్యవర్గ సభ్యులకు ఆత్మీయ అభినందనల వెల్లువ




**కుషాయిగూడ, తెలంగాణ దిశ :**కుషాయిగూడ చర్లపల్లి పారిశ్రామిక వాడల ఎస్సీ ఎస్టీ స్వశక్తి ఎంటర్ ప్యునర్స్ సభ్యులు బుధవారం సిసిఎస్ కార్యవర్గానికి ఆత్మీయ అభినందనలు తెలిపారు. చర్లపల్లి కాలనీల సమాఖ్య అధ్యక్షులు ఎంపల్లి పద్మారెడ్డి, ఉపాధ్యక్షులు గంప కృష్ణ, కట్కూరి బుచ్చిరెడ్డి, యావపురం రవిలకు పూలమొక్కలు అందించి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇండస్ట్రియల్ అసోసియేషన్ చైర్మన్ టీవీ రమణారావు, గౌరవ అధ్యక్షులు ఏసురత్నం, అధ్యక్షులు రమేష్ బాబు, ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి ప్రేమానందం, కోశాధికారి చిరంజీవి, విక్రమ్, నాని, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా కుషాయిగూడ డిపోలో కార్తీక మాస వన భోజనాలు

## ఆడి, పాడి సందడి చేసిన ఉద్యోగులు, సిబ్బంది









**కుషాయిగూడ, తెలంగాణ దిశ :**కుషాయిగూడ డిపోలో బుధవారం కార్తీక మాస వన భోజనాల కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుషాయిగూడ డిపో సిబ్బందికి వివిధ క్రీడాంశాలలో పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా మ్యూజికల్ చైర్, చెస్, క్యారమ్, రంగోలి పోటీలలో ఉద్యోగులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలలో విజేతలైన వారికి బహుమతులను అందజేశారు.డిపో ఉద్యోగులందరూ కుటుంబ సభ్యులతో సహా ఆడి పాడి ఆనందంగా గడిపారు. కార్తీక మాసం సందర్భంగా ఎండి సత్యనారాయణ పిలుపు మేరకు అన్ని డిపోలలో కార్తీక వనమహోత్సవంలో జరుపుకున్నామని డిపో మేనేజర్ మహేష్ కుమార్ తెలిపారు. దాదాపు 700 మంది సిబ్బంది సూపర్ వైజర్లు, కండక్టర్లు, డ్రైవర్లు, మెకానిక్ లు కార్తీకమాస వన భోజనాల ఉత్సవాలలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి రోజు పని ఒత్తిడిలో ఉండే సిబ్బంది ఈ సందర్భంగా అన్నీ మరిచిపోయి ఆటపాటలతో పండుగ వాతావరణంలో మహోత్సవం జరుపుకున్నామన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఆనందరావు వ్యాస్, ఈడబ్ల్యుసి ఎంప్లాయ్ వెల్ఫేర్ మెంబర్స్ రాములు, మహేందర్ రెడ్డి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు



**మల్లాపూర్, తెలంగాణ దిశ :**ఉప్పల్ ఎమ్మెల్యే బండారిలక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనం గా నిర్వ హించారు. ఈ సందర్భంగా మల్లాపూర్ లోని వివిఎన్ఆర్ గార్డెన్ లో పార్టీ నా యకులు, కార్యకర్తల మధ్య వేడుకలను ఘనంగా నిర్వహించారు.
పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి లేఖ ద్వారా లక్ష్మారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లను లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు లక్ష్మారెడ్డిని ఘనంగా



సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆయనకు జన్మదిన శుభాకాం క్షలు తెలి పారు. ఈ సందర్భంగా పలువు రు మంత్రులు, ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపా రు. పుట్టినరోజు వేడుకల సంద ర్భంగా పలువురు కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు, జర్నలిస్టు లు, వ్యాపార, వాణిజ్య వర్గాల ప్రజలు ఆయనను ప్రత్యక్షంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా అభిమానులు పార్టీ నాయకులు కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.

# సంపాదకీయం

## పేదరికాన్ని గణించడం ఇలానా?

'పేదరికం' అని వాళ్ళు పరిగణించేదానిని అంచనా కట్టే పనిలో అనేక అంతర్జాతీయ సంస్థలు ఇప్పుడు మునిగివున్నాయి. కొంత కాలం వరకూ ఈ పని ప్రపంచ బ్యాంక్ చూసేది. ఇప్పుడు ఐరాస అభివృద్ధి ప్రాజెక్టు, హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇనీషియేటివ్ అనే ఆక్స్‌ఫర్డ్ సంస్థ ఆ పనిలో ఉన్నాయి. ఇవేవీ వాస్తవంగా పేదరికాన్ని అంచనా కట్టే లక్ష్యంతో లేవు. నయా ఉదారవాదాన్ని అందంగా చిత్రించే పనిలో ఉన్నాయి. "కడు పేదరికం" అంటే 2011 నాటి డాలర్ కొనుగోలుశక్తి ప్రాతిపదికన రోజుకు 1.90 డాలర్లు తలసరి వినియోగం కన్నా హీన స్థాయిలో ఉండడం. అంటే తలసరి రోజుకు దాదాపు రూ.53 ఖర్చు చేయగలిగే పరిస్థితి ఉంటే అది 'కడు పేదరికం' స్థాయికి ఎగువన ఉన్నట్టే. ప్రపంచబ్యాంక్ అంచనా ప్రకారం 1990 దశాబ్దం చివరి భాగంలో ఈ స్థాయి కన్నా దిగువన సుమారు 30 శాతం ప్రపంచ జనాభా ఉండేవారు. 2022 నాటికి ఆ స్థాయికి దిగువన కేవలం 10 శాతం కన్నా కూడా తక్కువే ఉన్నారని ప్రపంచబ్యాంక్ తెలిపింది. అంటే నయా ఉదారవాద విధానాల అమలు తర్వాత కోట్లాదిమంది ప్రపంచ జనాభా కడు పేదరిక స్థాయి నుండి బైట పడ్డారు అన్నది ప్రపంచబ్యాంక్ చెప్పదలచుకుంది. ఇది పూర్తిగా లోపభూయిష్టమైన అంచనా. ఎలాగో ఇప్పుడు చూద్దాం.ప్రపంచబ్యాంక్ అంచనా కట్టే పద్ధతిలో మూడు పొరపాట్లు ఉన్నాయి. మొదటిది: ఒక వ్యక్తి దగ్గర ఉన్న సంపద పెరిగిందా, తరిగిందా అన్నది ప్రపంచబ్యాంక్ లెక్కలోకి తీసుకోకుండా కేవలం ఆ వ్యక్తి ఆదాయం పరిస్థితిని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటుంది. రెండవది: ఒక వ్యక్తి ఆదాయాన్ని అంచనా కట్టడానికి ఆ వ్యక్తి చేసే వ్యయాన్ని ప్రాతిపదికగా తీసుకుంటుంది. మూడవది: వాస్తవ వ్యయాన్ని అంచనా కట్టడానికి అది ధరల సూచికను ప్రాతిపదికగా తీసుకుంటుంది. ఈ ధరల సూచిక వాస్తవ జీవన వ్యయాన్ని సక్రమంగా ప్రతిబింబించడం లేదని అందరికీ తెలుసు. ఈ మూడు పొరపాట్ల ఫలితంగా వచ్చే నిర్ధారణలు చాలా పెద్ద పొరపాటు అంచనాలకు దారి తీస్తాయి. ఇప్పుడు ఒక్కొక్క అంశాన్నీ చూద్దాం. ఒక వ్యక్తి ఆర్థిక స్థాయిలో వచ్చిన మార్పులను పరిశీలించడానికి ఆ వ్యక్తికి వస్తూన్న ఆదాయాన్ని, ఆ వ్యక్తి వద్దనున్న సంపదలో పెరుగుదల లేదా తరుగుదలను– ఈ రెండింటినీ లెక్కలోకి తీసుకోవాలి. ఉదాహరణకు: ఒక వ్యక్తికి ఏడాది క్రితం ఎంత ఆదాయం వస్తోందో. ఇప్పుడూ అంతే ఆదాయం వస్తోందనుకోండి. కాని ఇదే ఏడాది కాలంలో ఆవ్యక్తి దగ్గరున్న సంపద కాస్తా హరించుకు పోయిందనుకోండి. అటువంటి వ్యక్తి ఆదాయంలో ఏ మార్పూ లేదు కనుక ఆర్థిక స్థాయిలోనూ ఏ మార్పూ లేదని మనం చెప్పగలమా? ఉన్న సంపద కాస్తా హరించుకుపోయినప్పుడు ఆ వ్యక్తి మరింత పేదరికంలోకి జారిపోయినట్టు కాదా? కాని ప్రపంచబ్యాంక్ పద్ధతిలో ఆ వ్యక్తి సంపద పరిస్థితి ఏమార్పులకు లోనైంది అన్న అంశం పరిశీలనలోనే ఉండదు. నయా ఉదారవాద విధానాలు అంటేనే సంపదను కొల్లగొట్టి పోగేసుకోవడం. అంటే చాలామంది వ్యక్తులను వారి వారి సంపదకు దూరం చేసి దానిని స్వాహా చేయడం. ఇటువంటి విధానాలను ఒకపక్క అమలు చేస్తూ మరొకపక్క కోట్లాది మంది పేదరికం లోంచి బైట పడ్డారని చెప్పుకోవడం అవహేళన చేయడమే. రెండవది: ఆదాయాన్ని లెక్కించడంలో కూడా వాస్తవ ఆదాయాన్ని లెక్కించకపోవడం. భారతదేశంతో సహా చాలా దేశాల్లో వ్యక్తుల వాస్తవ ఆదాయాలకు సంబంధించిన వివరాలు లేవు. ఆదాయం అంటే ఏ యే అంశాలను పరిశీలించాలి అన్నదే ఒక సంక్లిష్టమైన విషయం. అందుచేత వ్యయాన్ని పరిగణనలోకి తీసుకోవడం పరిపాటి అయింది. వ్యయానికి సంబంధించి లెక్కలు లభిస్తున్నాయి గనుక దానినే ప్రాతిపదికగా తీసుకుని వ్యక్తుల ఆదాయాలను లెక్కించడం జరుగుతోంది. వ్యయాన్ని బట్టి ఆదాయం లెక్కించాలనుకున్నప్పుడు ఆ వ్యక్తి సంపద లో వచ్చిన మార్పులను పరిశీలించకపోవడం ఏమాత్రమూ క్షంతవ్యం కాదు. ఎందుకంటే ఒక వ్యక్తి ఆదాయం పడిపోయినా, ఆ వ్యక్తి తన వద్దనున్న ఇతర సంపదను అమ్ముకుని ఆ సొమ్ముతో గతంలో మాదిరిగానే తన వ్యయాన్ని కొనసాగించవచ్చు. వాస్తవానికి ఆ వ్యక్తి పేదరికం పెరిగింది అని నిర్ధారించాలి. కాని వ్యయం స్థాయి యథాతథంగా నిలబడింది గనుక ఆ వ్యక్తి పేదరికం పెరగలేదు అని నిర్ధారించడం అర్ధరహితం కాదా ? మూడవది: వ్యయాన్ని లెక్కించినప్పుడు కూడా వాస్తవ వ్యయం ఎంతో నిర్ధారించడానికి ఆ వ్యయాన్ని ధరల సూచీతో పోల్చి సరి చేస్తారు. ఈ ధరల సూచీ వాస్తవ ధరల పెరుగుదలను ప్రతిబింబించదు. ప్రజలకు గల సాధారణ అవసరాలను బట్టి కొన్ని వస్తువులను మాత్రం లెక్కలోకి తీసుకుని వాటి ధరల్లో వచ్చే మార్పులను మార్కెట్ సర్వే ద్వారా నిర్ధారిస్తారు. దానిని బట్టి ధరల సూచీ లో మార్పులను నిర్ధారిస్తారు. ఐతే, ఎప్పటినుంచి పెరుగుదలను పరిశీలించాలి అన్నదానికి ఒక సంవత్సరాన్ని ప్రాతిపదికగా తీసుకుంటారు (ఉదా: 1960, 1982, 2011–ఈ సంవత్సరాలను బేస్ సంవత్సరాలుగా తీసుకుని వివిధ ధరల సూచికలు రూపొందుతాయి). అయితే, అప్పటికీ, ఇప్పటికీ అవే సరుకులను అదే ప్రాధాన్యతతో ప్రజలు ఉపయోగించరు. వినియోగంలో వచ్చే మార్పులను ఈ ధరల సూచీ పరిగణనలోకి తీసుకోదు. అదే మాదిరిగా బేస్ సంవత్సరం నాడు లభించిన సరుకులు ఇప్పుడు లభించవు కూడా.ఈ మార్పులను ధరల సూచీ లెక్కలోకి తీసుకోదు. నయా ఉదారవాద విధానాలు వచ్చాక చాలా సేవలు ప్రైవేటుపరం అయ్యాయి. ముఖ్యంగా విద్య, వైద్యం. ఇవి అంతకు మునుపు ప్రభుత్వ వ్యవస్థ ద్వారా అందేవి. ఇప్పుడు వాటి ఖరీదు విపరీతంగా పెరిగిపోయింది. వాటిని వినియోగించడం ప్రజలకు అనివార్యం. కాని ధరల సూచీ ఈ రెండింటినీ ఇప్పటికీ ఉచితంగానే లభిస్తున్నవిగా పరిగణిస్తుంది. ఉదాహరణకు ఒక ప్రభుత్వ ఆస్పత్రిలో ఒక ఆపరేషన్‌కు బేస్ సంవత్సరంలో రూ.1000 వసూలు చేసినది ఇప్పుడు రూ.2000 వసూలు చేస్తే, ఈ తేడాను మాత్రమే ధరల సూచీ లెక్కలోకి తీసుకుంటుంది. ప్రభుత్వ వైద్య వ్యవస్థ విస్తరించనందు వలన ప్రైవేటు వైద్యానికి అనివార్యంగా ప్రజలు పోవలసివస్తోంది. అక్కడ ఇదే ఆపరేషన్‌కు రూ.10,000 వసూలు చేస్తారు. కాని ధరల సూచీలో ప్రభుత్వ ఆస్పత్రులలో పెరిగిన ఫీజులను మాత్రమే లెక్కలోకి తీసుకుంటారు. వాస్తవ జీవన వ్యయం ధరల సూచీలో చూపుతున్న దానికన్నా ఎన్నో ఎక్కువ రెట్లు పెరిగింది. కాని దానిని లెక్కించనందు వలన అధికారిక ధరల సూచీని మాత్రమే పరిగణనలోకి తీసుకుని ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డట్టు చిత్రిస్తారు. నిజానికి జీవన వ్యయం పెరిగిన ప్రతీ సందర్భంలోనూ ప్రజలు సర్దుబాటుకు రెండు విధాలుగా ప్రయత్నిస్తారు. మొదటిది: ఉన్న ఆస్తులను, సంపదను అమ్ముకోవడం. లేదా అప్పులు చేయడం. రెండవది: వినిమయాన్ని తగ్గించుకోవడం. అలా వినిమయాన్ని తగ్గించుకోవలసి వచ్చినప్పుడు అత్యంత అవసరమైన వాటికి మాత్రమే ఖర్చు చేస్తారు. వైద్యం అటువంటి అత్యవసరమైన ఖర్చు. ప్రైవేటీకరణ కారణంగా దాని ఖర్చు బాగా పెరిగింది. ఐనా ఖర్చు చేయక తప్పదు.

# కష్టపడి పనిచేస్తే ప్రజలు అదరిస్తారు

### మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, తెలంగాణ దిశ :**సుభాష్ నగర్ డివిజన్ రాజ్యలక్ష్మి నగర్ కాలనీ నూతన అధ్యక్షుడిగా కృష్ణారెడ్డి బుధవారం ఎన్నికయ్యారు. గత 12 సంవత్సరాల నుంచి కాలనీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన కృష్ణారెడ్డి ఈసారి జరిగిన ఎన్నికలలో పోటీ చేసి తన సమీప ప్రత్యర్థులపై విజయం సాధించారు ఈ సందర్భంగా బుధవారం మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా నూతనంగా ఎన్నికైన కృష్ణారెడ్డి తో పాటు కమిటీ సభ్యులను సురేష్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి పనిచేసే వారిని ప్రజలు ఎప్పుడూ ఆదరిస్తారని అన్నారు. ఈ సందర్భంగా కాలనీ లెటర్ ప్యాడ్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి సహకరించాలని సురేష్ రెడ్డిని కోరారు. తన ఎన్నికకు సహకరించిన కాలనీవాసులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోడివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ,కాలనీప్రధాన కార్యదర్శి సాయిరెడ్డి,ఉపాధ్యక్షులు కుమార స్వామి, సత్తి రెడ్డి, గోపాల్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు



**మల్లాపూర్, తెలంగాణ దిశ :**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి.
బిఆర్ఎస్ పార్టీ మీర్ పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ మాజీ అధ్యక్షులు కరిపే ప్రవీణ్ వంజరి, జవహర్ నగర్ స్టాండింగ్ కౌన్సిల్ పెంచాల సురేందర్ రావు, సింగం రాజు, నేమూరి మహేష్ గౌడ్, జంపాల్ రెడ్డి, అరుణ్ కుమార్ ఆయనను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయించి పంపిణీ చేశారు.

# టాటా మోటార్స్ దేశ్ కా ట్రక్ ఉత్సవ్



భారతదేశపు అతిపెద్ద వాణిజ్య వాహన తయారీ సంస్థ అయిన టాటా మోటార్స్ విజయవాడలో దేశ్ కా ట్రక్ ఉత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ఈ కార్యక్రమం హైదరాబాద్‌లోని ట్రక్కింగ్ కమ్యూనిటీని వారికి పనికొచ్చే సూచనలతో బలోపేతం చేయడానికి రూపొందించబడింది. టాటా మోటార్స్ తాజా శ్రేణి ట్రక్కులు, వాల్యూ యాడెడ్ సర్వీసెస్‌తో స్వీయ అనుభవం ఇవన్నీ కూడా లాభదాయకతను పెంపొందించడం, యాజమాన్యం యొక్క తక్కువ మొత్తం ఖర్చుని అందించడం లక్ష్యంగా ఉన్నాయి. ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారు తమ ఫ్లీట్ పనితీరును మెరుగుపరచడం, ఇంధన సామర్థ్యాన్ని అధికం చేసుకోవడం, ఎక్కువ లాభదాయకతను సాధించడంపై నిపుణుల మార్గదర్శకత్వాన్ని అందుకుంటారు. వారు చక్కటి వివరణలతో కూడిన వాహన ప్రదర్శనలు, టాటా మోటార్స్ సమగ్ర విక్రయానంతర సేవల మద్దతుపై వివరణల నుండి కూడా ప్రయోజనం పొందుతారు. ఇందులో వాహన నిర్వహణ కార్యక్రమాలు, ఫ్లీట్ మేనేజ్‌మెంట్ సొల్యూషన్స్, వార్షిక నిర్వహణ ప్యాకేజీలు, సంపూర్ణ సేవా 2.0 కార్యక్రమం ద్వారా 24/7 రోడ్‌సైడ్ అసిస్టెన్స్ లాంటివి ఉంటాయి. కొనుగోలుదారులకు వారి ఫ్లీట్‌లతో దీర్ఘకాలిక విజయాన్ని అందించడానికి వివరణాత్మక సమాచారాన్ని అందించడానికి వీలుగా ఈ కార్యక్రమం రూపొందించబడింది. అంతేగాకుండా కంపెనీ కీలకమైన కస్టమర్‌లను వారి భాగస్వామ్యం, మద్దతు కోసం గౌరవిస్తుంది. వాహనంతో ఓవరాల్ అనుభవాన్ని మరింత ప్రతిఫలం అందించేదిగా చేస్తుంది. ఈ సందర్భంగా టాటా మోటార్స్ కమర్షియల్ వెహికల్స్ వైస్ ప్రెసిడెంట్ బిజినెస్ హెడ్ ( ట్రక్స్) రాజేష్ కౌల్ మాట్లాడుతూ, "కస్టమర్ల అభివృద్ధి చెందుతున్న అవసరాలను అర్థం చేసుకోవడానికి, పరిష్కరించేందుకు టాటా మోటార్స్ కట్టుబడి ఉంది. దేశ్ కాట్రక్ ఉత్సవ్ మాతాజా డిజిటల్ సొల్యూషన్స్‌ను హైలైట్ చేస్తూ వారితో నేరుగా నిమగ్నమవ్వడానికి ఒక కీలక వేదికను అంది స్తుంది. ఈ కార్యక్రమం మా పటిష్ఠమైన ట్రక్ శ్రేణి, విలువ–ఆధారిత సేవలను ప్రదర్శించడానికి మాత్రమే కాకుండా, కస్టమర్ల దీర్ఘకాలిక లాభదాయకత, విజయంపై వారి వాస్తవ–ప్రపంచ ప్రభావాన్ని తెలియజేయడానికి కూడా వీలు కల్పిస్తుంది. మా అత్యాధునిక ఉత్పత్తులు కస్టమర్‌ల వ్యాపారాలను భవిష్యత్తుకు సిద్ధంగా ఉండేలా చేసేందుకు వీలుగా రూపొందించబడ్డాయి.మారుతున్న పరిస్థితులలో అవి ముందుండేలా చేస్తాయి.మా సహకారాన్ని బలోపేతం చేయడానికి, భాగస్వామ్య విజయాన్ని సాధించడానికి మా కస్టమర్లు, భాగస్వాములతో పరస్పర సంభాషణలు చేయడానికి మేం ఎదురుచూస్తున్నాం" అని అన్నారు. ఎల్పీటీ,అల్ట్రా, సిగ్నా, ప్రైమాతోసహా వివిధ క్యాబిన్ ఎంపికలతో విస్తృత శ్రేణి ట్రక్కులను టాటా మోటార్స్ అందిస్తోంది. మార్కెట్ లోడ్, వ్యవసాయం, సిమెంట్, ఇనుము ఉక్కు, కంటైనర్,పెట్రోలియం, రసాయనం,నీటి ట్యాంకర్లు,ఎల్పీజీ, ఎఫ్ఎంసీజీ, నిర్మాణం, మైనింగ్, చెత్త తరలింపు వంటి వాటితో సహా వస్తువుల తరలింపునకు సంబంధించి విభిన్న అవసరాలను తీర్చడానికి రూపొందించబడిన ఫుల్లీ బిల్ట్ బాడీ ఆప్షన్స్ తో ట్రక్కులు అందుబాటులో ఉన్నాయి. ఈ శ్రేణి సమర్థవంతమైన ఫ్లీట్ మేనేజ్‌మెంట్ కోసం టాటా మోటార్స్ కనెక్ట్ చేయబడిన వెహికల్ ప్లాట్‌ఫామ్ ఫ్లీట్ ఎడ్జ్ ను కలిగి ఉంటుంది. మన్నిక కోసం అధునాతన సాంకేతి కతతో రూపొందించబడిన, నిర్దిష్ట కస్టమర్ అవసరాలను తీర్చడానికి కఠినంగా పరీక్షించబడిన ఈ వాహనాలకు టాటా మోటార్స్ విస్తృతమైన నెట్‌వర్క్ మద్దతు ఇస్తుంది.

# దొడ్డు వడ్లకూ బోనస్ ఇవ్వాలి



సారంగపూర్: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతులు పండించిన అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలని బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను రేవంత్‌రెడ్డి సర్కార్ విస్మరిస్తోందని ఆరోపించారు. ప్రజలను, రైతులను ప్రభుత్వం మోసం చేస్తోందని ఆరోపించారు. సారంగాపూర్ మండలం ఆలూరు గ్రామంలో, లక్ష్మణచాంద మండలం రాచాపూర్‌లో డీసీఎంఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. జామ్ గ్రామం నుంచి బోరింగ్ తండా వరకు రూ.3.2 కోట్లతో నిర్మించే బీటీ రోడ్డు, జామ్ నుంచి మహవీర్‌తండాకు వరకు నిర్మించే రోడ్డుకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మహేశ్వర్‌రెడ్డి మాట్లాడారు. అధికారంలోకి వస్తే రైతుభరోసా రూ.15 వేలు ఇస్తామని ఖరీఫ్ పంటకు పెట్టుబడి ఎగ్గొట్టిందన్నారు. వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని ఇప్పుడు సన్న వడ్లకే ఇస్తామంటోందని మండిపడ్డారు. రూ.2 లక్షల రుణమాఫీ ఇప్పటికీ పూర్తిగా చేయలేదన్నారు. సగం మంది రుణాలు కూడా పూర్తిగా మాఫీ కాలేదని తెలిపారు. కేవలం హామీలతో అధికారంలోకి వచ్చి.. వాటిని విస్మరిస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిర్మల్ నియోజకవర్గానికి నిధులు తీసుకువస్తానన్నారు. జిల్లా అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. తాగునీటి సమస్య పరిష్కారం, రహదారుల అభివృద్ధి, నిర్మాణం ఇతర అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువస్తానన్నారు. కొనుగోలు కేంద్రాల్లో 100 గ్రాముల ధాన్యం కూడా ఎక్కువగా తూకం వేయొద్దని సూచించారు. గతంలో ఎక్కువ తూకం వేయడమే కాకుండా రైస్ మిల్లుల్లో 4–6 కిలోలు ఎక్కువ కట్టింగ్ చేశారని రైతులు తెలుపగా, ఈ సారి కొనుగోలు కేంద్రాల వద్ద 41.500 గ్రాముల కన్నా 10 గ్రాములు కూడా ఎక్కువ తూకం వేయవద్దని నిర్వాహకులకు సూచించారు. తూకం వేసిన ధాన్యం వెంటవెంటనే తరలించేందుకు లారీల కొరత లేకుండా తహసీల్దార్, ఎంపీడీవో, ఏవో సమన్వయంతో పని చేయాలన్నారు. రాచాపూర్ శివారులోని గుట్ట ప్రాంతంలో అక్రమంగా మట్టి తరలిస్తున్నారని రైతులు తెలుపగా వెంటనే చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. డీసీఎంఎస్‌లో ఎరువులు అందుబాటులో ఉండడం లేదని రైతులు తెలుపగా అధికారులను ఎమ్మెల్యే మందలించారు. రాచాపూర్ డీసీఎంఎస్ కేంద్రంలో ఎరువులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కార్యక్రమాల్లో నాయకులు సత్యనారాయణగౌడ్, రాజేందర్‌రెడ్డి, రావుల రాంనాథ్, మంతెన గంగారెడ్డి, చంద్రప్రకాశ్‌గౌడ్, విలాస్, చెన్ను రాజేశ్వర్, పోతన్న, మధు, రాంశంకర్‌రెడ్డి, చందు, సాహెబ్‌రావు, అయిండ్ల భూపాల్ రెడ్డి, అడ్వాల రమేశ్, ముత్యంరెడ్డి, పోశెట్టి, పీఆర్ ఈఈ శ్రీనివాసరావు, డీఈఈ తుక్కారాం, తహసీల్దార్లు శ్రీదేవి, జానకి, ఎంపీడీవోలు లక్ష్మీకాంత్‌రావు, రాధ, ఏవో సంపత్‌రావు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలి

సూర్యాపేట:మహిళలు రొమ్ము క్యాన్సర్(బ్రెస్ట్ క్యాన్సర్)పై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆధ్వర్యంలోచేపట్టిన రొమ్ము క్యాన్సర్ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 35 ఏళ్లు నిండిన మహిళలు రొమ్ము క్యాన్సర్ పరీక్షలను చేయించుకోవాలన్నారు. ప్రాథమిక స్థాయిలోనే క్యాన్సర్‌ను గుర్తించడంతో ద్వారా ఆవ్యాధిని నివారించుకునే అ వకాశం ఉందన్నారు. రొమ్ము క్యాన్సర్ కొందరికే వస్తుం దనే అపోహ ఉందని, ఎవరికైనా ఆవ్యాధి వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చేసే రొమ్ము క్యాన్సర్ టెస్టులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో కుటుంబంలో ఎవరికైనా క్యాన్సర్ ఉంటే ఆ కుటుంబంలోని మహిళలు ఖచ్చితంగా టెస్టులు చేయించు కోవాలన్నారు. రొమ్ముక్యాన్సర్‌కు ఐదు రకాల చికిత్సలు ఉన్నాయని, సరైన క్రమంలో టెస్టులు, మందులు వాడితే క్యాన్సర్ తగ్గిపోయే అవకాశం ఉందన్నారు. రొమ్ము క్యాన్సర్ నిర్మూలనపై పట్టణ ప్రజలకు అవగాహన కల్పించడం కోసం మెడికల్ కళాశాల విద్యార్థులు చేపట్టిన టూకే రనలో కలెక్టర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల బోధనసిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణికి వెల్లువెత్తిన ఫిర్యాదులు



కరీంనగర్ : ప్రజావాణికి ఈ దఫా భారీగానే ఫిర్యాదులు వచ్చాయి. జిల్లా అదనపు పాలనాధికారి ప్రఫుల్‌దేశాయ్ దరఖాస్తులను పరిశీలించి సమస్య పరిష్కారానికి సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. భూ సమస్యలపైనే అధికశాతం ఫిర్యాదులు ఉండగా.. మొత్తం 251 దరఖాస్తులు వచ్చాయి. ఆర్డీవో మహేశ్వర్, డీపీవో రవీందర్, డీఆర్డీవో శ్రీధర్, జిల్లా వైద్యాధికారి సుజాత, జిల్లా సంక్షేమాధికారి సరస్వతి, ఇతర శాఖల అధికారులు హాజరయ్యారు. హుజూరాబాద్ నియోజక వర్గా నికి సంబంధించి దళితబందు రెండో విడత డబ్బులు పడి నిలిచిపోయాయని.. 10 నెలలుగా వేడుకుంటున్నా ఇవ్వడం లేదని నియోజకవర్గ లబ్ధిదారులు కలెక్టరేట్‌కు వచ్చారు. ఈనెల 26న మంత్రి వర్గ సమావేశం ఉన్నందున నియోజకవర్గ దళిత బంధు నిధుల విడుదలపై కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకు వెళ్లాలని దరఖాస్తులు అందజేశారు. స్థానిక బీఆర్ అంబేద్కర్ స్టేడియం సంబంధిత కార్యాలయం లో ఎలాంటి నియామకాలు చేపట్టకుండానే ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు అక్రమంగా ఉద్యోగాలు కల్పించిన అధికారిపై చర్యలు తీసుకోవాల ని ఆల్ ఇండియా యూత్ లీగ్ జిల్లా ప్రతినిధులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దీనిపై పూర్తి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# పత్తి తూకాల్లో మోసం

చివ్వెంల: ఆరుగాలం రైతన్నలు కష్టపడి పండించిన పత్తి పంట చేతికి వచ్చిన సమయంలో దళారులు దోపిడీకి పాల్పడుతున్నారు. కొనుగోళ్లలో తూకా ల్లో మోసానికి ఒడిగడ్డి రైతులను దోచుకుంటున్నారు. చివ్వెంల మండలంలో ఇలాంటి ఘటనే వెలుగులోకి వచ్చింది. మండలం లోని గుంజూరు గ్రామానికి ఓ దళారీ పత్తి రైతులను మభ్యపెట్టి కొనుగోళ్లు జరుపుతున్నాడు. రెండు రోజులుగా ఈ తంతు జరుగుతుండగా.. ఒక బస్తాకు 8 నుంచి పది కేజీలు అదనంగా తూకం వేస్తున్నాడు. గ్రామానికి చెందిన కొద్దిమంది రైతుల పత్తి బస్తాలు కాంటాలు వేశారు. కొప్పుల లక్ష్మీనారాయణ 35 బస్తాలు, కొప్పుల జ్యోతి 4బస్తాలు, పెద్ది బాలకృష్ణ 10 బస్తాలు, కొనకంచి కామేశ్ 10 బస్తాలు కాంటా వేశారు. బస్తాలు బరువును బట్టి రైతులు గమనించి లారీలోకి లోడ్ చేసిన బస్తాలను మళ్లీ కాంటా వేయించారు.మొదట 84 కేజీలుఉన్నబస్తాతిరిగి కాంటా వేసినప్పుడు 92 కేజీల బరువు తూగింది. దాంతో రైతులు కాంటాలను ఆపేశారు. ఆత్మకూర్(ఎస్) మండలం ఎనుబాముల గ్రామానికి చెందిన వ్యాపారి గుంజలూరు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ద్వారా అమ్మకాలు చేపడుతున్నట్లు రైతులు తెలిపారు. మార్కెట్‌కు పోదామంటే ధర గిట్టుబా టుగా లేదు. రవాణా ఖర్చులు అధికం. దాంతో ఊళ్లోనే అమ్ముకుందామని ఇక్కడ అమ్ముతుంటే దళారులు మోసం చేస్తున్నారు. తూకాల్లో మోసాన్ని రైతులం గమనించకున్నట్లయితే నష్టపోయేవాళ్లం. ప్రభుత్వం గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి, రైతులకు గిట్టు బాటు ధర కల్పించాలి.

# అధిక సాంద్రత పత్తిసాగుతో లాభాలు

మంచాల: అధిక సాంద్రత విధానంలో పత్తిసాగు చేస్తే దిగుబడి పెరిగి లాభసాటిగా ఉంటుందని సీనియర్ వ్యవసాయ శాస్త్రవేత్త చంద్రకాంత్, ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఏ.ఆర్.రెడ్డి రైతులకు సూచించారు. కేంద్రియ మెట్ట వ్యవసాయ పరిశోధనా సంస్థ–హైదరాబాద్ కృషి విజ్ఞాన కేంద్రం అధ్వర్యంలో మంచాల మండల పరిధి చిత్తాపూర్‌లో అధిక సాంద్రత విధానంలో సాగు చేసని పత్తి సాగులో క్షేత్ర పరిశీలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ ఈ పద్ధతి సాగుతో 20–30శాతం మేర దిగుబడి పెరుగుతుందన్నారు. అనంతరం మంచాల రైతు వేదికలో ఏర్పాటు చేసిన అవగాహన సద స్సులో పత్తి, కంది సాగులో మెలకువలు, యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు.కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నరసింహ రావు, ఏడీఏ సుజా, వ్యవసాయ శాస్త్రవేత్తలు భాస్కరన్, డా.షేక్, ఎన్.మీరా, కేవీకే సైంటిస్ట్ శ్రీకృష్ణ, మండల వ్యవసాయాధికారిణి మాధవీలత, ఏఈవోలు సాయిసిరి, సాయివాణి, లింగస్వామి, రైతు సంఘం చైర్మన్ సుధాకర్, నాగరాజు పాల్గొన్నారు.



# పెండింగ్ బిల్స్ ను క్లియర్ చేయాలి



నల్లగొండ -వరంగల్ -ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మండల వ్యాప్తంగా ఓటరు నమోదు కార్యక్రమంయు. టి.ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కె. జంగయ్య మాట్లాడుతు ఉపాధ్యాయ, ఉద్యోగుల పెండింగ్ డి, ఎలను విడుదల చేయాలనీ, ఆర్థిక పరమైన పెండింగ్ బిల్లులను క్లియ ర్ చేయాలనీ, ప్రభుత్వ విద్యా రంగంలోని వివిధ స్థాయిలలో గల పోస్టులను భర్తీ చేయాలని, కామన్ సర్వీస్ రూల్స్ రూపొందించి పర్యవేక్షణ అధికారుల పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్సీగా మరోసారి అలుగుబెల్లి నర్సిరెడ్డి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర్ల యాదయ్య, మోడల్ స్కూల్స్ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిల్వర్ మహేష్, సీనియర్ నాయకులు పి సుదర్శన్ రెడ్డి, డి.వి.రిషి,పి.బిక్షమయ్యలు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి



మునుగోడు:మండలంలోని కొంపల్లి గ్రామంలో ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పా టుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు సద్వినియోగం చేసుకోవాలని కొంపెల్లి మాజీ సర్పంచ్ జాల వెంకన్న యాదవ్ ,రైతు ఉత్పత్తి దారుల సంఘం చైర్మన్ మక్కెన అప్పారావు కోరారు. ఆ గ్రామంలోని శివాలయం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ,డిసిసిబి చైర్మన్ కుంభంశ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి స్వామి , వ్యవసాయ విస్తరణ అధికారి యాదగిరి, మునుగోడు రైతు ఉత్పత్తిదారుల సంఘం సీఈఓ సోమనబోయిన లక్ష్మణ్ , బోర్డు మెంబర్స్ టేకు మెట్ల శ్రీరాములు , రైతులు దాము యాదయ్య ఎడ్ల రామలింగయ్య, జీడిమెట్ల రామలింగయ్య, నెల్లికంటి శంకరయ్య , మోగుదాల శివయ్య , రావుల రమేష్, నూర్ మొహమ్మద్ ఉన్నారు.

# మధ్యాహ్నం భోజనం విషయంపై డిఈఓ తనిఖీ



చండూరు :స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న భోజనం పై, స్కూల్ ప్రధానోపాధ్యాయుడు పై వస్తున్న ఆరోపణలపై జిల్లా విద్యా శాఖ అధికారి బొల్లారం బిక్షపతి తనిఖీ చేసి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనం విషయంపై వంట చేసిన మహిళలు ప్రధానోపాధ్యాయుడి పై చేసిన ఆరోపణల గురించి నేరుగా విచారించి పూర్వాపరాలను పరిశీలించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందంతో విచారణ చేసి జరిగిన విషయాలను తెలుసుకున్నారుమధ్యాహ్న భోజన సమయంలో మెనూ ప్రకారం వంట చేస్తూన్నారా,లేదా అని విద్యార్థులతో నేరుగా భోజన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. విచారణ జరిపిన అనంతరం మధ్యాహ్న భోజన సమస్య విషయంపై వారం రోజుల్లోగా 3- మెన్ కమిటీ ద్వారా సమస్యను పరిష్కారం చేయుటకు ఆదేశించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఇబ్బందికి సూచించారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయ సిబ్బంది అసభ్యంగా ప్రవర్తించినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, శ్రద్ధతో విద్యను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ చైర్పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న , మండల విద్యాధికారి ,పూటుకూరు సుధాకర్ రెడ్డి , ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# కేంద్ర నిధులతో తరగతి గదుల నిర్మాణం

ఆదిలాబాద్ :కేంద్ర ప్రభుత్వం నిధులతో గిరిజన కళాశాల లో అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం గిరిజన సంక్షేమ శాఖ నుండి ఆర్టికల్ 275/1 కింద 75 లక్షల రూపాయలు మంజూరు అయినట్లు ఆదిలాబాద్ ఎంపీ నగేష్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ నగేష్ మాట్లాడుతూ
గిరిజన బాలికల జూనియర్ కళాశాలలో సుమారుగా వెయ్యి మంది విద్యార్థులు అభ్యాసిస్తున్నారన్నారు. అదనపు తరగతి గదుల కోసం రూపాయలు 75 లక్షలతో గదుల నిర్మాణం చేపడం జరుగుతుందన్నారు. విద్యార్థులు, సిబ్బంది మరిన్ని సౌకర్యాలు కల్పించాలని కోరినట్లు తెలిపారు. వారి కోరిక మేరకు ఈ నిర్మాణం పూర్తయ్యేలోగా మరిన్ని నిధులుతో మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు బాగా చదవాలని సూచించారు. నైతికమైనటువంటి విద్యను బోధించాలని ఉపాధ్యాయులను సూచించారు.

# న్యాయాధికారుల కోసం వసతి గృహాలు



వినాయక్‌నగర్, : నిజామాబాద్, బోధన్ కోర్టుల ప్రాంగణాల్లో న్యాయస్థానాల్లో విధులు నిర్వర్తిస్తున్న న్యాయాధికారుల కోసం వసతి గృహాలను నిర్మించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు కాసోజు సురేందర్, లక్ష్మీనారాయణ అలిశెట్టి, వినోద్ కుమార్ వర్చువల్ ద్వారా నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. న్యాయస్థానా ల్లో విధులు నిర్వహిస్తున్న న్యాయాధికారులకు మౌలిక వసతుల కల్పన ముఖ్యమని పేర్కొన్నారు. అనంతరం హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా అడ్మిస్ట్రేషన్ జడ్జి జస్టిస్ కాసోజు సురేందర్ మాట్లాడుతూ.. నిజామాబాద్, బోధన్ కోర్టుల ప్రాంగణాల్లో న్యాయాధికారులు అందుబాటులో ఉండే విధంగా గృహ సముదాయాల శంకుస్థాపనకు శ్రీకారం చుట్టడం మౌలిక వసతుల కల్పనలో ఒకమెట్టుగా అభివర్ణించారు. నిజామాబాద్ జిల్లా కోర్టు ప్రాంగణంలో లిఫ్ట్ పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మీనారాయణ అలిశెట్టి మాట్లాడుతూ.. కోర్టు సముదాయాల్లోనే న్యాయాధికారులకు క్వార్టర్స్ ఉండడంతో త్వరతగతిన వారు కోర్టు విధులకు చేరుకోగలరని అన్నారు. కోర్టు సముదాయాల్లో న్యాయాధికారులకు గృహ వసతి కల్పించడంవల్ల భద్రతాపరమైన సమస్యలు ఉండవని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వినోద్ కుమార్ అన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల మాట్లాడుతూ.. జిల్లాలో విధులు నిర్వహిసున్న న్యాయాధికారులకుఉండేలా నూతన భవన నిర్మాణాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జిలు కనక దుర్గ, శ్రీనివాస్, సీనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్ బాబు, జూనియర్ సివిల్ జడ్జిలు కుష్బూ, గోపీకృష్ణ, చైతన్యతో పాటు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్‌మోహన్, అసోసియేషన్ బాధ్యులు పాల్గొన్నారు.

# సర్వేలు.. ఎంక్వైరీలతోనే సరిపెడతారా?



మంచిర్యాల:నస్పూర్ మున్సిపాలిటీలోని టీఎన్జీవో హౌసింగ్ సొసైటీలో అక్రమాల లెక్కలు తేలడం లేదు. ఈ విషయమై ఫిర్యాదులు వెల్లువెత్తగా, అనేకసార్లు సర్వేలు చేసిన అధికారులు ఇప్పటికీ స్పష్టతకు రాకపోవడమేమిటన్నది అంతుబట్టడం లేదు. టీఎన్‌జీవోలు, ప్రజాసంఘాల నాయకులు వినతుల మేరకు గత కలెక్టర్లు, చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్(సీసీఎల్‌ఏ), రాష్ట్ర ఎన్నికల కమిషనర్.. ఇలా ఎందరో ఉన్నతాధికారులు ఈ భూములపై సర్వేలు చేయించారు. సర్వేలు చేసిన ప్రతిసారి ఆ రిపోర్టులు సీసీఎల్‌ఏకు, కలెక్టర్లకు అందజేశారు. ఇప్పుడున్న కలెక్టర్ సైతం వచ్చీరాగానే కలెక్టరేట్ సమీపంలోని సర్వే నంబర్ 42తో పాటు టీఎన్జీవో భూములపై సర్వే చేయించారు. ఆ రిపోర్టు సైతం సార్‌కు అందింది. ఇవన్నీ జరిగాక.. ఇటీవల రిటైర్డ్ టీఎన్‌జీవోలు ఈ ప్లాట్ల కేటాయింపుల్లో తమకు అన్యాయం జరిగిందంటూ సీసీఎల్‌ఏకు ఫిర్యాదు చేశారు. దీంతో సీసీఎల్‌ఏ మరోసారి టీఎన్జీవో భూములపై ఎంక్వైరీకి ఆదేశించింది. కలెక్టర్ ఆ బాధ్యతలను డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ ఆఫీసర్(డీసీవో) సంజీవరెడ్డికి అప్పగించారు. ప్రస్తుతం విచారణ కొనసాగుతున్నది. ఇలా ఇప్పటికే ఎన్నోసార్లు సర్వేలు జరిగినా టీఎన్జీవో హౌసింగ్ సొసైటీలోని అక్రమాల లెక్కలు మాత్రం బయటికి రాలేదు. సీసీఎల్‌ఏకు ఇచ్చిన సర్వే రిపోర్టులు, గత కలెక్టర్లు, ప్రస్తుత కలెక్టర్‌కు ఇచ్చిన సర్వే రిపోర్ట్‌లన్నీ బుట్టదాఖలయ్యాయి. టీఎన్జీవో భూములపై ఓ సామాజిక కార్యకర్త 1-11-2023న రెవెన్యూ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. అక్కడి నుంచి ఆ ఫిర్యాదు అదే నెల 7న సీసీఎల్‌ఏకు వచ్చింది. దాన్ని సీసీఎల్‌ఏ కలెక్టర్‌కు 17న పంపించింది. దీనిపై సర్వే చేయాలంటూ కలెక్టర్ ఆర్డీవోను ఆదేశించగా, ఆయన జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఆరుగురు సర్వేయర్లతో సర్వే చేయించారు. పూర్తి నివేదికను సర్వేయర్లు ఆర్డీవోకు అప్పగించారు. టీఎన్జీవోల 119 హౌస్‌సైట్స్, వాటి ప్రస్తుత స్టేటస్, లే-అవుట్ స్కెచ్ మ్యాప్ మొత్తం రిపోర్టు కలెక్టర్‌కు అందజేశారు. రెండోసారి అదే సామాజిక కార్యకర్త వారం వ్యవధిలోనే మంచిర్యాల జిల్లాలోని కొందరు రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సర్వే నంబర్ 42లో అక్రమాలకు పాల్పడుతున్నారంటూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు నవంబర్ 6, 2023లో రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. అక్కడి నుంచి సీసీఎల్‌ఏ ద్వారా కలెక్టర్‌కు ఎంక్వైరీ చేయమని మరోసారి ఆదేశాలు వచ్చాయి. ఈ మేరకు ఆర్డీవో స్థాయిలో సర్వే చేసిన రిపోర్ట్‌ను మరోసారి సీసీఎల్‌ఏకు పంపించారు. మూడోసారి ప్రస్తుత కలెక్టర్ కుమార్ దీపక్ 27-6,2024న సర్వే నంబర్ 42లోని 102.10 ఎకరాలపై సర్వే చేయాలంటూ కిందిస్థాయి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంచిర్యాల డివిజన్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫర్ సర్వే జీ.గంగాధర్ సమక్షంలో ఐదురుగరు తహసీల్దార్లు, నస్పూర్ మున్సిపాలిటీ టౌన్‌ప్లానింగ్ అధికారితో సర్వే చేయించారు. ఈ రిపోర్టు కూడా కలెక్టర్‌కు చేరింది. సర్వే నంబర్42కు సంబంధించిన సమస్త సమాచారంతో ఈ సర్వే రిపోర్టు కలెక్టర్‌కు చేరింది. ఇన్నిసార్లు రిపోర్టులు కలెక్టర్లకు.. అక్కడి నుంచి సీసీఎల్‌ఏకు సర్వే నంబర్ 42, టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ భూములపై నివేదిక వెళ్లినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. తాజాగా రిటైర్డ్ టీఎన్జీవోలు కొందరు ప్లాట్ల కేటాయింపుల్లో తమకు నష్టం చేశారంటూ సీసీఎల్‌ఏకు ఫిర్యాదు చేయడంతో మారోసారి కలెక్టర్‌ను విచారణకు ఆదేశించింది. ఆ బాధ్యతను కలెక్టర్ డీసీవోకు అప్పగించారు. ప్రస్తుతం విచారణ కొనసాగుతున్నది. సర్వే నంబర్ 42, టీఎన్జీవో హౌసింగ్ సొసైటీపై ఇప్పటికే ఎన్నోసార్లు సర్వేలు చేశారు. సీసీఎల్‌ఏ, కలెక్టర్లకు ఆ రిపోర్టులు అందజేశారు. అయినా మళ్లోసారి విచారణ అంటూ కాలయాపన చేస్తున్నారు. అంటే గతంలో సర్వే చేసి, అందజేసిన రిపోర్టులకు విలువ లేదా.. లేకపోతే గత అధికారులు సరిగా సర్వే చేయలేదా. ఇప్పుడు డీసీవో ఆధ్వర్యంలో చేస్తున్న విచారణలోనైనా నిజానిజాలన్నీ బయటపెట్టాలి.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి



కేశంపేట,: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తానని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండలంలోని లేమామిడిలో రూ.10లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, బొదునంపల్లిలో సీసీ రోడ్డు, పాఠశాల ప్రహరీ, అల్వాలలో సీసీ రోడ్డు, సంగెంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన గందె సురేషను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన నివాసంలో సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్యవైశ్యులు వ్యాపారంతో పాటు ఇతర రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. తాను ఎల్లవేళలా ఆర్యవైశ్యులకు అండగా ఉంటానని, సమస్యలపై సంఘటితంగా పోరాడాలన్నారు. గందె సురేష్ మాట్లాడుతూ తామంతా షాద్‌నగర్ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వం, గజవాడ వెంకటేష్, బెజుగం రమేష్, పెద్ది రామ్మోహన్, యంసాని శ్రీనివాస్, మలిపెద్ది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి అభివృద్ధే నా అభిమతం : కసిరెడ్డి




ఆమనగల్లు : ప్రజలకు సేవ చేసేందుకే తాను రాజకీయాల్లోకి వచ్చానే తప్ప తనకు ఎవరిపై ద్వేషం లేదని, కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధే తన అభిమతమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్పష్టం చేశారు. ఆమనగల్లు పట్టణంలోని రైతు వేదికలో, కడ్తాల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జైపాల్ యాదవ్ తనపై మాట్లాడిన భాష పదజాలం ఉచ్చరించరాని విధంగా ఉందని విచారం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్‌చైర్మన్ దుర్గయ్య, పీసీసీ సభ్యుడు శ్రీనివాసగౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాసరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, కౌన్సిలర్ లక్ష్మణ్, మండల, కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు జగన్, బీచ్యనాయక్, మానయ్య, పీఏసీఎస్ చైర్మన్ కేశవరెడ్డి, నాయకులు పాల్గొన్నారు. మాడ్గుల మండలం నల్లవారిపల్లికి వీలైనంత త్వరగా బీటీ రోడ్డు నిర్మాణం చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అవురుపల్లి నుంచి నల్లవారి పల్లికి ఇప్పటికే మంజూరైన రోడ్డు నిర్మాణం పనులను వెంటనే ప్రారంభించి పూర్తిచేయించాలని, నల్లవారి పల్లి నుంచి చంద్రాయన్‌పల్లికి, మాడ్గుల రోడ్డు నుంచి మంజూరైన రూ. కోటి నిధులకు తోడు అవసరమైతే మరో కోటి రూపాయాలు అందిస్తామన్నారు. ఎమ్మెల్యే హాజరై తహసీల్దార్లు లలిత, ముంతాజ్‌లతో కలిసి 85 మందికి చెక్కులు పంపిణీ చేశారు. ఆయా చోట్ల నిర్వహించిన సమావేశాల్లో కసిరెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ తన గూర్చి వ్యక్తిగతంగా చేసిన విమర్శలు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానని, అభివృద్ధే తన అభిమతమని, తనను గెలిపించిన ప్రజలకు సేవకుడిగా పనిచేస్తానన్నారు. జైపాల్‌యాదవ్ గూర్చి తాను ఎప్పుడూ వ్యక్తిగతంగా మాట్లాడలేదని, ఇకపై ఒక్కమాట మాట్లాడబోనని, ఏదైనా సందర్భంవస్తే గారు అని సంభోదిస్తానని, తాను సంస్కారం తెలిసినవాడిని కాబట్టే జైపాల్ యాదవ్‌ను వ్యక్తిగతంగా దూషించకుండా పాలసీలపై మాత్రమే ప్రస్తావించానని, కేసీఆర్, కేటీఆర్ ఇచ్చిన హామీల అమలుకు కృషిచేయలేదని మాట్లాడానని స్పష్టంచేశారు. జైపాల్ యాదవ్ తనపై మాట్లాడిన భాష పదజాలం ఉచ్చరించరాని విధంగా ఉందని విచారం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్‌చైర్మన్ దుర్గయ్య, పీసీసీ సభ్యుడు శ్రీనివాసగౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాసరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, కౌన్సిలర్ లక్ష్మణ్, మండల, కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు జగన్, బీచ్యనాయక్, మానయ్య, పీఏసీఎస్ చైర్మన్ కేశవరెడ్డి, నాయకులు పాల్గొన్నారు. మాడ్గుల మండలం నల్లవారిపల్లికి వీలైనంత త్వరగా బీటీ రోడ్డు నిర్మాణం చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మంజూరైన రూ. కోటి నిధులకు తోడు అవసరమైతే మరో కోటి రూపాయాలు అందిస్తామన్నారు. నల్లవారిపల్లికి బీటీ రోడ్డు నిర్మించాలని సోమవారం గ్రామ నాయకులు ఎమ్మెల్యేను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. అవురుపల్లి నుంచి నల్లవారి పల్లికి ఇప్పటికే మంజూరైన రోడ్డు నిర్మాణం పనులను వెంటనే ప్రారంభించి పూర్తిచేయించాలని, నల్లవారి పల్లి నుంచి చంద్రాయన్‌పల్లికి, మాడ్గుల రోడ్డు నుంచి నల్లవారి పల్లికి బీటీ రోడ్లు నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఏడాది లోపు చంద్రాయన్‌పల్లి, మాడ్గుల బీటీరోడ్ల నిర్మాణం చేయిస్తానని, మంజూరైన అవురుపల్లి- నల్లవారిపల్లి బీటీ రోడ్డు నిర్మాణం పనులు వీలైనంత తొందర ప్రారంభిస్తామని తెలిపారు. కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు విజయమ్మ, గ్రామ నాయకులు ఇటికాల వెంకట్‌రెడ్డి,హన్మంత్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, వరుణ్‌రెడ్డి, కిరణ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, పెద్దయ్య, మల్లేశ్, సంపత్, తదితరులున్నారు.

# రెడ్ క్రాస్ సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయండి



భువనగిరి :అక్టోబర్ రెడ్ క్రాస్ జిల్లా స్థాయి సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా కమిటీ చైర్మన్ గుర్రం లక్ష్మీ నరసింహ రెడ్డి పిలుపు నిచ్చారు. భువనగిరి పట్టణంలోని వివేరా హోటల్‌లో జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. రెడ్ క్రాస్ సర్వసభ్య సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని విశిష్ట అతిథులుగా రెడ్ క్రాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి శ్రీరాములు హాజరవుతారని తెలిపారు. జిల్లాలో గత సంవత్సరం నూతనంగా కమిటీ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు జరిగిన పలు కార్యక్రమాలపై రేపు సభ్యులకు నివేదిక అందజేయడం జరుగుతుందని తెలిపారు. సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం, ట్రాఫిక్ పోలీస్ వారిచే, అగ్నిమాపక శాఖ వారిచే రవాణా శాఖ వారిచే సభ్యులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రెడ్ క్రాస్ సభ్యులందరు హాజరై విజయవంతం చేయాలని కోరారు. జిల్లా శాఖ వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్.మహేందర్ రెడ్డి డివిజన్ కమిటీ చైర్మన్ సద్ది వెంక రెడ్డి, జిల్లా కమిటీ డైరెక్టర్లు శేక్.హమీద్ అంజయ్య, కొడారి వెంకటేష్, డివిజన్ కమిటీ డైరెక్టర్ రామ్ రెడ్డి,ఎస్పీ ఉపేందర్ రావు లు పాల్గొన్నారు.

# అయోడిన్ లోప సమస్యలపై విద్యార్థులకు అవగాహన




తిరుమలగిరి :అయోడిన్ లోప రుగ్మతలను నివారిద్దామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి హర్షవర్ధన్ అన్నారు. ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆదర్శ పాఠశాల (అనంతారం)లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి హర్షవర్ధన్ మాట్లాడుతూ మానసిక శారీరక ఆరోగ్యం సరైన పెరుగుదల చురుకుదనం ఉత్సాహం జ్ఞాపకశక్తి కలిగి ఉండడం సంగ్రహణ శక్తి పెరగడం వంటి అనేక రకాల ప్రయోజనాలు ఒక అయోడైజ్డ్ ఉప్పులో ఉన్నాయన్నారు. సరైన మోతాదులో వాడకపోతే గర్భస్రావం, మృత శిశువు జననం, గొంతువాపు, మరుగుజ్జుతనం, చెవిటి, మూగ, బుద్ధి మాంద్యం చదువులో వయసుకు తగ్గ ప్రతిభ చూపించకపోవడం వంటి అనేక రకాల సమస్యలను నష్టాలను చవి చూడాల్సి వస్తుందని తెలిపారు. కావున ఈ సమస్యలు చెంతకు చేరకుండా ఉండాలంటే అయోడైజ్డ్ ఉప్పునే వాడాలన్నారు. ఈ విషయాలపై విద్యార్థులు తమ తమ గ్రామాల్లో ప్రజలకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంతో పాటు వారికి తగ సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ విమల, ఆరోగ్య కేంద్ర సిబ్బంది కలమ్మ, బేబీ, రాధిక మరియు మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎకరానికి రూ.7500 రైతుభరోసా కల్పించాలి

ఆదిలాబాద్ :కాంగ్రెస్ పార్టీ వరంగల్ డిక్లరేషన్‌లో ప్రకటించిన విధంగా రైతులకు ఎకరానికి రూ.7500 రైతుభరోసా కల్పించాలని, ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని, ఇతర సంక్షేమ పథకాలు అందేలా చూడాలని అఖిలపక్ష రైతు సంఘం నాయకులు బండి దత్తాత్రి డిమాండ్ చేశారు. పట్టణంలోని సుందరయ్య భవనంలో సమావేశం నిర్వహించారు. అనేక విషయాలపై చర్చించారు. ఆనాడు ఎన్నికల సమయంలో వరంగల్ డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలిచ్చిందని గుర్తు చేశారు. కానీ నేటికి 9 నెలలు గడిచిపోయినా అమలు చేయడంలో విఫలమైందన్నారు. రైతు బీమా, రైతులు వేసిన పంటలకు ఫసల్ బీమా వంటివి నెరవేర్చడంలేదని ఆరోపించారు. ఆనాడు ఎన్నికల సమయంలో వరంగల్ డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలిచ్చిందని గుర్తు చేశారు. కానీ నేటికి 9 నెలలు గడిచిపోయినా అమలు చేయడంలో విఫలమైందన్నారు. వెంటనే రైతు భరోసా చెల్లించి ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని డిమండ్ చేశారు. సమావేశంలో, దేవర్తి స్వామి, కొండ రమేష్, రోకండ్ల రమేష్, మేకల నారాయణ, చిలుక దేవదాస్, వామన్, నారాయణ పాల్గొన్నారు.

# విద్యార్థుల హాజరు శాతం పెంచాలి

సారంగాపూర్:విద్యార్థుల హాజరు శాతం పెంచాలని జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి పరుశురాం అన్నారు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. అనంతరం అధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల హాజరు శాతం పంచుతూ సైన్స్ విద్యార్థులకు ఇప్పటినుండి ఎంసెట్ తరగతులతోపాటు ప్రయోగ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కందుర్ అధ్యాపకులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



# నంబరు ప్లేటు.. నచ్చినట్లు రాస్తే కుదరదు

రాజమహేంద్రవరం :మీ వాహనానికి నంబరు ప్లేటు సరిగా లేకుంటే జరిమానా కట్టాల్సిందే. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని పోలీసు, రవాణా శాఖల అధికారులు స్పష్టం చేస్తున్నారు. పలువురు చోదకులు నంబరు ప్లేట్లను ఇష్టానుసారం రాయించుకుని వాహనాలు తిప్పేస్తున్నారు. కొందరు అసలు నంబరు ప్లేటు లేకుండా వాహనాలు తిప్పుతున్నారు. 2016 నుంచి షోరూంలలో వాహనాలను కొన్నవారు

తప్పనిసరిగా ప్రభుత్వం అందజేస్తున్న హై సెక్యూరిటీ నంబరు ప్లేట్‌ను మాత్రమే బిగించుకోవాలన్న నిబంధన ఉన్నా చాలామంది అతిక్రమిస్తున్నారు. రవాణేతర వాహనాలకు నంబరు ప్లేటు తెలుపుగా ఉండి దానిపై నల్ల అక్షరాలు, అంకెలు ఉండాలి. ః రవాణా వాహనాలకు పసుపు నంబరు ప్లేటుపై నల్ల అక్షరాలు, అంకెలు ఉండాలి.

ః రిజిస్ట్రేషన్ జరిగే విద్యుత్తు వాహనాలకు ఆకుపచ్చ నంబరు ప్లేటు ఉండాలి. నంబరు ప్లేట్‌తో ఓ వాహనం చరిత్ర మొత్తం ఇట్టే తెలుసుకోవచ్చు. దీని ప్రాధాన్యతను గుర్తించి కేంద్ర మోటారు వెహికల్ చట్టంలో కొన్ని నిబంధనలను ఉంచారు. వాహనం కేటగిరీని బట్టి కచ్చితంగా హై సెక్యూరిటీ నంబరు ప్లేట్‌ను మాత్రమే బిగించుకోవాల్సి ఉంది. ప్లేటుపై నంబరులోని అంకెలు, అక్షరాలు మినహా ఏమీ ఉండకూడదు. చాలా వాహనాలకు




సినీనటులు, రాజకీయ నాయకులు చిత్రాలు ఉంటున్నాయి. అంకెలు, అక్షరాలను జిగ్ జాగ్‌గా రాస్తున్నారు. మోటారు వాహనాల చట్టం ప్రకారం.. ఫ్యాన్సీ నంబర్లతో తిరుగుతుంటే రవాణేతర వాహనాలకు రూ.1,150, రవాణా వాహనాలకు రూ.1,300 అపరాధ రుసుం విధిస్తారు. ట్రాఫిక్ పోలీసుల తనిఖీల్లచి పట్టుబడితే రూ.100 నుంచి రూ.150 వరకు చలానా రాస్తారు. ఇతర ఉల్లంఘనలుంటే అపరాధ రుసుములు మరింతపెరగడంతోపాటు కేసులు నమోదు వరకూ వెళ్తుంది.

# పెచ్చుమీరిన యూసీడీ సిబ్బంది ఆగడాలు

విశాఖ:మహా విశాఖ నగరపాలక సంస్థ యూసీడీ (పట్టణ సామాజికాభివృద్ధి) సిబ్బంది ఆగడాలు పెచ్చుమీరుతున్నాయి. మెప్మా నుంచి వచ్చి జీవీఎంసీలో డీసీఎంగా (డిస్ట్రిక్ట్ మిషన్ కో–ఆర్డినేటర్) విధులు నిర్వహించిన అధికారి మహిళా సంఘాల నుంచి రూ.కోట్లు తీసుకున్నట్లు ఇటీవల తెదేపా కార్పొరేటర్ రాపర్తి కన్నా ఆధారాలను బయటపెట్టడంతో కమిషనర్ ఆయన్ను సస్పెండ్ చేశారు. డీసీఎం వ్యవహారంతోపాటు, యూసీడీ సిబ్బంది అక్రమాలపై అదనపు కమిషనర్ ఎస్ఎస్ వర్మను విచారణాధికారిగా నియమించారు. త్వరలో ఆయన విచారణ ప్రారంభించనున్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న డీసీఎంకు సహకరించిన ఇద్దరు ఆర్పీలను కమిషనర్ సస్పెండ్ చేశారు. అయితే తమను ఎవరూ సస్పెండ్ చేయలేదని మహిళా సంఘాల ప్రతినిధులకు చెబుతూ క్షేత్రస్థాయిలో యూసీడీ వ్యవహారాలన్నీ వారే నడిపిస్తుండడం గమనార్హం. సోమవారం 98వ వార్డుకు చెందిన 70 మంది డ్వాక్రా మహిళలు జీవీఎంసీ ప్రధాన కార్యాలయానికి వచ్చి కమిషనర్ సంపత్‌కుమార్‌ను కలిశారు. ఆర్పీ లక్ష్మీ ప్రసన్న వేధింపులు భరించలేకపోతున్నామని, ప్రతి విషయానికి డబ్బులు డిమాండ్ చేస్తూ



ఇబ్బందులకు గురి చేస్తోందని ఫిర్యాదు చేశారు. అధికారులు ఆమెను సస్పెండ్ చేశామని చెబుతున్నా క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తోందని తెలిపారు. పలువురు యూసీడీ అధికారులు ఆమెకు కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు. బ్యాంకు నుంచి తీసుకున్న రుణాలను తన వద్ద ఉంచుకుని వడ్డీలు చెల్లిస్తానని చెబుతోందని, ప్రభుత్వ నిధులు, రాయితీలు అందకుండా చేస్తోందని వాపోయారు.

# సిబ్బంది అరకొర..నేరాల కట్టడి ఎలా?




వి.ఎల్.పురం : రైలు ప్రయాణికులకు భద్రత కల్పించడంతోపాటు నేరాలు నియంత్రించడంలో కీలకంగా వ్యవహరించే గవర్నమెంట్ రైల్వే పోలీసులు(జీఆర్పీ)లో సిబ్బంది కొరత వెంటాడుతూనే ఉంది. ఉన్న సిబ్బందిపై భారం పెరగడమేకాక అవసరానికి సెలవులు కూడా దొరకక కిందిస్థాయి సిబ్బంది సతమతమవుతున్నారు. స్టేషన్ల పరిధిలో పూర్తి పర్యవేక్షణతోపాటు పలు చోరీ కేసుల దర్యాప్తు త్వరితగతిన ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. రాజమహేంద్రవరం జీఆర్పీ స్టేషన్ పరిధిలో ఇక్కడి ప్రధాన రైల్వేస్టేషన్‌తో కలిపి అయిదు స్టేషన్లున్నాయి. ఇటు గోదావరి రైల్వేస్టేషన్ నుంచి అటు ద్వారపూడి వరకు శాంతిభద్రతల పర్యవేక్షణ, నేరాల నియంత్రణ బాధ్యతలు ఇక్కడి జీఆర్పీ సిబ్బంది చూడాల్సి ఉంటుంది. ముఖ్యంగా రైళ్ల హాల్టు, ప్రయాణికులు రాకపోకలు ఎక్కువగా ఉండే ప్రధాన రైల్వేస్టేషన్‌తోపాటు నగరం మధ్యలోని గోదావరి స్టేషన్‌లో మూడు షిఫ్టులుగా నిరంతర గస్తీ నిర్వర్తించాల్సి ఉంటుంది. సిబ్బంది కొరత కారణంగా ప్రధాన స్టేషన్‌లో షిఫ్టునకు ముగ్గురు, గోదావరి స్టేషన్ వద్ద ఇద్దరిని విధులకు కేటాయిస్తున్నారు.ఖాళీగా 22 పోస్టులు: ఇక్కడి జీఆర్పీ స్టేషన్‌లో మొత్తం 53 మంది సిబ్బంది ఉండాల్సి ఉండగా 22 పోస్టులు కొంతకాలంగా ఖాళీగానే ఉన్నాయి. ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబరు 30 వరకు ఇక్కడి జీఆర్పీ స్టేషన్‌లో మొత్తం 38 చోరీ కేసులు నమోదయ్యాయి. రైలు ప్రయాణికులకు సంబంధించి మొత్తం రూ.21.16 లక్షల సొత్తు చోరీకి గురైంది. ఇప్పటివరకు ఏడు కేసుల్లో రూ.4.39 లక్షలు మాత్రమే రికవరీ చేయగలిగారు. సిబ్బంది కొరత కారణంగా మరో 31 చోరీ కేసుల దర్యాప్తు వేగవంతం చేయలేని పరిస్థితి.

కొన్ని కీలక కేసుల్లో రైల్వే రక్షక దళం(ఆర్పీఎఫ్) సిబ్బంది సహకారం తీసుకుంటే తప్ప ఛేదించలేని పరిస్థితి. ప్రస్తుతం ఏఎస్సై, 21 మంది కానిస్టేబుళ్ల పోస్టులు ఖాళీగా ఉండటం సమస్యగా మారింది. ఉన్న సిబ్బందే రైళ్లలో, ప్లాట్‌ఫామ్‌పై గస్తీ, ఎస్కార్ట్ విధులకే సరిపడక.. చోరీలు ఇతర నేరాలకు సంబంధించి కేసుల దర్యాప్తు సాగించలేని పరిస్థితి. పోస్టుల భర్తీకి గత ప్రభుత్వం హయాంలోనే ప్రతిపాదనలు పంపినా ఫలితం లేక ఉన్న సిబ్బందితోనే నెట్టుకొస్తున్నారు.

# సంక్షోభ హాస్టళ్లు!-పెచ్చులూడుతున్న పైకప్పులు



తిరుపతి: ఏర్పేడు బీసీ బాలుర హాస్టల్లో పిల్లలకు కనీస సదుపాయాలు లేవు. బెడ్‌షీట్లు సరఫరా కాకపోవడంతో ఇళ్ల నుంచి తెచ్చుకుని వాడుకుంటున్నారు. దుస్తులు కూడా ఇంతవరకూ పంపిణీ కాలేదు. వర్షానికి రెండు గదులు ఉరుస్తున్నాయి. గదుల పైకప్పు కాంక్రీటు పెచ్చులూడిపోయి ఇనుప కమ్మీలు కనిపిస్తున్నాయి. పైపులైను పాడవడంతో రెండు వాటర్ ట్యాంకులు నిరుపయోగంగా ఉన్నాయి. సిమెంట్ తొట్టిలో నీరు నింపి వాటిని వాడుకుంటున్నారు. ప్రహరీ లేకపోవడంతో ముళ్ల కంచె ఏర్పాటు చేశారు. దీంతో పగలు పశువులు, రాత్రిళ్లు పాములు ఆవరణలోకి వస్తున్నాయి. వార్డెన్ పోస్టు ఖాళీగా ఉండటంతో రేణిగుంట వార్డెన్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. బీఎన్ కండ్రిగ ఎస్సీ బాలుర హాస్టల్ భవనం కట్టి 30 ఏళ్లవుతోంది. గోడలు కూడా బీటలు వారాయి. కిటికీల తలుపులు పగిలిపోయాయి. బీసీ బాలుర హాస్టల్‌లో మరుగుదొడ్ల నిర్మాణం ఆరేళ్లగా అసంపూర్తిగానే వుంది. సత్యవేడు బీసీ బాలుర హాస్టల్ గదుల పైకప్పు దెబ్బతింది. కాంక్రీటు పెచ్చులూడిపోయి కూలిపోయే స్థితిలో ఉన్నాయి. గదులన్నీ వర్షానికి ఉరుస్తున్నాయి. గోడలు నానిపోయి చెమ్మ తేలి ఉన్నాయి. కిటికీల తలుపులు పుచ్చిపోయాయి. సత్యవేడులోనే ఎస్సీ బాలుర హాస్టల్ పైకప్పు కూలిపోయే ప్రమాదం కనిపిస్తోంది. వంట గది చూస్తే అన్నం తినబుద్ధి కాదు. వాచ్‌మెన్ పోస్టు ఖాళీ. వంట మనిషే అన్ని పనులూ చేస్తున్నారు. పిచ్చాటూరు ఎస్సీ బాలుర హాస్టల్ భవనం ప్రమాదకర స్థితిలో ఉంది. పైకప్పు మొత్తం దెబ్బతిని ఏ క్షణానైనా కూలిపోయేలా వుంది. ప్రహరీ లేకపోవడంతో హాస్టల్ చుట్టూ వర్షానికి నీరు చేరుతోంది. డక్కిలి బీసీ బాలుర హాస్టల్‌లో గదులన్నీ అధ్వాన్నంగా వున్నాయి. కిటికీలకు తలుపులు పూర్తిగా ఊడిపోవడంతో గోతాములు కట్టి మూసేశారు. వర్షానికి గదులు ఉరుస్తున్నాయని విద్యార్థులు చెప్పారు. బాత్‌రూమ్ దుర్వాసన వెదజల్లుతోంది. నాయుడుపేట బీసీ సంక్షేమ కళాశాల వసతి గృహం అద్దె భవనంలో నడుస్తోంది. భవన నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. ఫ్లోరింగ్ పూర్తి కాలేదు. గోడలకు ప్లాస్టరింగ్ జరగలేదు. కిటికీలు, తలుపులు కూడా ఏర్పాటు కాలేదు.

# వసతుల్లేవు.. పర్యవేక్షణ లేదు

నరసరావుపేట:నరసరావుపేట రామిరెడ్డిపేటలోని పోస్టుమెట్రిక్ వసతి గృహంలో సిగరెట్ పీకలు, మద్యం సీసాలు గుట్టలుగా మద్యం సీసాలు.. విచ్చలవిడిగా సిగరెట్ పీకలు.. తిరగని ఫ్యాన్‌లు.. పనిచేయని స్విచ్‌బోర్డులు.. అపరిశుభ్ర పరిసరాలు.. జిల్లాలోని పలు వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు ఇవి. ఇంటర్ డిగ్రీ చదివే విద్యార్థులుండే వసతి గృహాల్లో సౌకర్యాలు కొరవడ్డాయి. బాగా చదువుకుని మంచి ఉద్యోగాల్లో స్థిరపడతారని గ్రామాల నుంచి పట్టణాలకు పంపించి ప్రభుత్వ వసతిగృహాల్లో చేర్పిస్తే అక్కడ ఉండే వాతావరణం చూసి విద్యార్థుల తల్లిదండ్రులు భయపడుతున్నారు. పలు వసతి గృహాల్లో విద్యార్థులు పక్కదారి పట్టేలా పరిస్థితులు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు చొరవ చూపి సమస్యలు పరిష్కరించకుంటే విద్యార్థుల భవిష్యత్తు అంధకారమేనని విద్యావేత్తలు ఆవేదన చెందుతున్నారు. ఇంటర్, డిగ్రీ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన పోస్టుమెట్రిక్ వసతి గృహాల్లోనే ఇలాంటి వాతావరణం కనిపిస్తోంది. జిల్లాలో పోస్టుమెట్రిక్ వసతి గృహాల్లో వార్డెన్ల కొరత తీవ్రంగా వేధిస్తోంది. ఎస్సీ వసతి గృహాలనే తీసుకుంటే జిల్లాలో 11 వసతి గృహాలుండగా.. ఇందులో ఏడింట్లో రెగ్యులర్ వార్డెన్లు ఉండగా.. నాలుగు చోట్ల ఇన్‌ఛార్జిలతో నడిపిస్తున్నారు. 14 బీసీ వసతి గృహాల్లో ఒకచోట ఇన్‌ఛార్జి వార్డెన్ ఉన్నారు. గిరిజన వసతి గృహాల్లో మాత్రం మూడుచోట్లా రెగ్యులర్ వార్డెన్లు ఉన్నారు. వసతి గృహాల్లో వార్డెన్లు లేక విద్యార్థుల ఇష్టారాజ్యం అవుతోంది. అడిగేవారు లేకపోవడంతో రాత్రిళ్లు కొన్నిచోట్ల మద్యం సీసాలను నేరుగా వసతిగృహాలకే తీసుకొస్తున్నారు. కొందరు ధూమపానం కూడా చేస్తున్నట్లు సమాచారం. కళాశాల విద్య కోసం గ్రామాల నుంచి పట్టణాలకు రావడం.. కొత్త స్నేహాలు.. బిర్యానీ.. మందు.. సిగరెట్.. వంటి అలవాట్లతో విద్యార్థులు పక్కదారి పడుతున్నారు. ఇలాంటి అలవా



ట్లకు వసతిగృహాలు నిలయాలుగా మారడం బాధాకరం. నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి, మాచర్ల, చిలకలూరిపేట వంటి పట్టణాల్లో ఉండే పోస్టుమెట్రిక్ వసతి గృహాల్లో అపరిశుభ్ర వాతావరణం నెలకొంటోంది. కొన్నింటికి సొంతభవనాలు లేవు. అద్దె భవనాల్లో నడిపిస్తున్నారు. ఫ్యాన్లు తిరగవు. కొన్నిచోట్ల అయితే ఫ్యాన్లను ధ్వంసం చేస్తున్నారు.

స్విచ్‌బోర్డు ఊడిపోయి.. విద్యుత్తు తీగలు వేలాడుతూ భయంకరంగా ఉన్నాయి. కిటికీలు, తలుపులు ఊడిపోయాయి. మరుగుదొడ్ల సంగతి సరేసరి. ఆహారం కూడా నాణ్యత ఉండడం లేదని పలువురు చెబుతున్నారు. జిల్లా కేంద్రం రామిరెడ్డిపేటలో ఉండే వసతిగృహం పరిస్థితి తీసికట్టుగా ఉంది. ఎక్కడి కక్కడ చెత్త.. మద్యం సీసాలు, సిగరెట్ పీకలు కనిపిస్తున్నాయి. వసతి గృహంలోకి అడుగుపెట్టగానే దుర్వాసన వస్తోంది.

ఇలా ఉండబట్టే విద్యార్థుల సంఖ్య కూడా ఆయా వసతిగృహాల్లో రానురాను తగ్గిపోతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు సందర్శించి గాడినపెట్టాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

# నిబంధనలు గాలికి..!-ప్రజల ప్రాణాలతో చెలగాటం

తిరుపతి: తిరుపతికి చెందిన ఓ యువతి గర్భం దాల్చింది. దాన్ని పోగొట్టుకునేందుకు మందుల కోసం తిరుపతిలోని ప్రైవేటు దుకాణాన్ని ఆశ్రయించింది. డాక్టరు చీటీ లేకుండా మందులు ఇవ్వకూడదని, అలా ఇవ్వాలంటే అదనంగా నగదు చెల్లించాల్సి వస్తుందని దుకాణదారుడు చెప్పాడు. గత్యంతరం లేక ఎమ్మార్పీ కంటే రెండింతల ధర పెట్టి మందులు కొనుగోలు చేసింది. వాటిని ఇష్టానుసారం వాడటం వల్ల తీవ్ర రక్తస్రావమై ప్రాణం మీదకు తెచ్చుకుని ఆస్పత్రి పాలైంది. శ్రీకాళహస్తికి చెందిన సురేష్ తన ఐదేళ్ల కుమారుడు దగ్గు, జలుబుతో బాధపడుతుండటంతో పట్టణంలోని ఓ మందుల దుకాణానికి వెళ్లి విషయం చెప్పాడు. దుకాణ యజమాని మందులు ఇచ్చి, మూడు రోజులు వాడమని చెప్పాడు. ఆ మందులు వాడినా ఎలాంటి ఉపయోగమూ లేకపోగా బాలుడి ఆరోగ్య పరిస్థితి విషమించింది. చివరకు డాక్టరు దగ్గరకు వెళ్లారు. బాలుడిని రెండు రోజులు ఆస్పత్రిలో ఉంచి రూ.10 వేలు ఖర్చు పెట్టాల్సి వచ్చింది. జిల్లాలో ఇటువంటి ఘటనలు నిత్యం వెలుగు చూస్తున్నా సంబంధిత వైద్యాధికారులు కట్టడి చేసే దిశగా చర్యలు చేపట్టడం లేదు. జిల్లావ్యాప్తంగా 2,700 లైసెన్సు కలిగిన మందుల దుకాణాలు ఉంటే అందులో తిరుపతిలో 600లకు పైగా ఉన్నాయి. లైసెన్సు లేకుండా 500కు పైగా కొనసాగుతున్నాయి. వీటి పరిధిలో సగటున రోజుకు రూ.6 నుంచి 8 కోట్ల వ్యాపారం జరుగుతోంది. అర్హత లేకనే మందుల (ఔషధ) దుకాణాలు పెట్టేసి, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. వైద్యుల సిఫారసు లేకుండా ఇస్తున్న మందులతో రోగుల ప్రాణాల మీదకు వస్తోంది. మందుల దుకాణం ప్రారంభించాలంటే ముందుగా ఔషధ నియంత్రణ అధికారుల అనుమతి తీసుకోవాలి. దుకాణంలో డీఫార్మసీ పూర్తి చేసిన ఫార్మాసిస్టు తప్పక అందుబాటులో ఉండాలి. అనుమతి వారి పేరుతోనే ఉండాలి.



మందుల విక్రయాలు పూర్తిగా డాక్టరు చీటి ఉంటేనే విక్రయించాలి. కొనుగోలు చేసిన, విక్రయించిన మందుల వివరాలు రికార్డుల్లో నమోదు చేయాలి. ఇరకు గదుల్లోనూ దుకాణాలకు అనుమతులు ఇచ్చేస్తున్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న దాఖలాలు కనిపించడం లేదు. జిల్లాలో ఔషధ నియంత్రణ పరిపాలన సహాయ సంచాలకులు ఒకరు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు ఇద్దరు ఉన్నారు. వీరు మందుల దుకాణం ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో కొలతలు, నిబంధనలు పరిశీలించాలి. నెలలో ఒకసారైనా దుకాణాలను తనిఖీ చేయాలి. ఆ దిశగా ఎక్కడా కనిపించడం లేదు. ముడుపులు అందుతుండడం వల్లే అటువైపు చూడడం లేదన్న విమర్శలున్నాయి. దుకాణాలు పక్క ప్రాంతాల్లోకి మార్చుకోవాలన్నా లేదా ఐదేళ్లకు ఒకసారి రెన్యువల్ చేసుకోవాలన్నా అదనంగా ముడుపులు చెల్లించాల్సి వస్తోందని విక్రయదారులు వాపోతున్నారు. ఇదే వ్యవహారంలో ఇటీవల గూడూరులో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఏసీబీకి చిక్కారు.

# విద్యుత్తు పరికరాల

# అంచనా వ్యయాలు ఏపీలో ఎక్కువ



కర్నూలు: దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్తు పరికరాల అంచనా వ్యయాలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని అదుపు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) ఛైర్మన్ జస్టిస్ సి.నాగార్జునరెడ్డి అన్నారు. కర్నూలులోని ఏపీఈఆర్సీ కార్యాలయంలో నిర్వహించిన 'రాష్ట్ర విద్యుత్తు సమన్వయ ఫోరం' సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. రాష్ట్రంలోని విద్యుత్తు ఉత్పత్తి, పంపిణీ సంస్థలు రాష్ట్ర ప్రభుత్వ 'సమీకృత స్వచ్ఛ ఇంధన విధానం'లోని ముఖ్య అంశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. అన్నిరకాల విద్యుత్తు వినియోగదారులకు ఉపయుక్తంగా ఉండేలా 2024–25 నుంచి 2028–29 ఆర్థిక సంవత్సరం వరకు ఐదేళ్లపాటు అమలులో ఉండే రాష్ట్ర విద్యుత్తు ప్రణాళికను తీర్చిదిద్దినట్లు గుర్తుచేశారు. సమీకృత స్వచ్ఛ ఇంధన విధానానికి అనుగుణంగా ఆ రాష్ట్ర ప్రణాళికను అవసరం మేరకు పునఃసమీక్ష చేయాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని విద్యుత్తు సంస్థలు ఏటా డిసెంబరు నెలాఖరుకల్లా.. ఆ తర్వాత ఆర్థిక సంవత్సరానికి అమలుచేసే 'కాస్ట్‌డేటా'కు ఏపీఈఆర్సీ అనుమతి తీసుకోవాలని గుర్తుచేశారు. ప్రతి విద్యుత్తు పంపిణీ సంస్థ పరిధిలో విద్యుత్తు నియంత్రణ మండలి తరఫున ఒక ప్రత్యేకాధికారిని నియమించామని తెలిపారు. వారు సంస్థ పరిధిలోని లైన్లు, ఉప కేంద్రాలు తనిఖీ చేసి భద్రతా చర్యల నిమిత్తం తగిన సలహాలు, సూచనలు చేస్తారని.. వాటిని కమిషన్ ఆదేశాలుగా పరిగణించి పంపిణీ సంస్థలు అమలుచేయాలని పేర్కొన్నారు. వినియోగదారులకు సంతృప్తికరమైన సేవలు అందించడమే లక్ష్యంగా విద్యుత్తు పంపిణీ సంస్థ పనిచేయాలని చెప్పారు. రాష్ట్ర విద్యుత్తు ప్రణాళిక ఉద్దేశాలు, లక్ష్యాలను రాష్ట్ర ప్రభుత్వ ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఈఆర్సీసభ్యులు ఠాకూర్ రామ్‌సింగ్, వెంకటరామరెడ్డి, పంపిణీ సంస్థల సీఎండీలు పి.రవి, సంతోష్‌రావు, ఏపీ ట్రాన్స్‌కో జేఎండీ కీర్తి చేకూరి, ఎన్టీపీసీ, సెకి సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.


# ఆగని ఇసుక అక్రమాలు-అడ్డుకున్న గ్రామస్తులు

చౌడేపల్లె, : వైసీపీ ప్రభుత్వం మారినా ఇసుక అక్రమాలు ఆగడం లేదు. తాజాగా ఇసుక అక్రమ తవ్వకాలను లద్దిగం గ్రామస్తులు అడ్డుకున్న సంఘటన ఆదివారం చౌడేపల్లె మండలంలో జరిగింది. చౌడేపల్లె, పుంగనూరు మండ లాల్లో అతిపెద్ద చెరువుల్లో లద్దిగం చెరువు కూడా ఒకటి. మొత్తం 750 ఎకరా (చౌడేపల్లె మండలంలో 500, పుంగనూరు మండలంలో 250 ఎకరా)ల్లో విస్తరించి ఉంది. ఈ చెరువు ఆయకట్టు కింద లద్దిగం, బండ్లపల్లె, కొత్తపల్లె, తిర్ణింపల్లె, మలసముద్రం, అంకుతోటపల్లె, పుదిపట్ల గ్రామాలకుచెందిన సుమారు వెయ్యి ఎకరాలపైనే ఆయకట్టు భూములను రైతులు సాగు చేస్తున్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గత వైసీపీ ప్రభుత్వంలో ఇసుకను కొన్నేళ్లుగా ఈ చెరువులో తవ్వేసి.. తరలించి.. కోట్లు గడించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా టీడీపీ నాయకుల అండతో నెల్లూరు జిల్లాకు చెందిన కొందరు వైసీపీ నాయకులు ఇసుక అక్రమ తవ్వకాలు ఆపలేదు. గత ప్రభుత్వంలో నోరు తెరవడానికి కూడా భయపడిన మేము.. ప్రస్తుతం ధైర్యం చేసి, తవ్వకాలను అడ్డుకున్నాం. మమ్మల్ని చూసి అక్కడ పనిచేస్తున్న వారు యంత్రాలను వదిలి వెళ్లిపోయారు. చెరువులో సుమారు 40 నుంచి 50 అడుగుల లోతు వరకు మ ట్టిని తవ్వేసి.. ఇసుక తీసేస్తున్నారు. నదిని తలపించేలా తవ్వేయడం వల్ల చెరువు రూపు కోల్పోవటంతోపాటు, భూగర్భ జలాలూ అడుగంటిపోతున్నాయి. దీనిపై గతంలో, ప్రస్తుతం ఎన్నిమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. జిల్లాలో గుర్తించిన ఇసుక పాయింట్లలో యంత్రాలతో తవ్వుతున్నట్లు తెలిసినా, అక్రమంగా తరలిస్తున్నా.. పార్టీలకు అతీతంగా కేసులు నమోదు చేస్తున్నారు. జీడీనెల్లూరు మండలంలో ఇటీవల యంత్రాలతో ఇసుకను తమిళనాడుకు తరలిస్తున్నారని తెలుసుకున్న అధికారులు దాడులు చేసి.. మిషనరీని సీజ్ చేశారు. మా చెరువును రక్షించుకోవాలన్న ఉద్దేశంతో తవ్వకాలను అడ్డుకున్నాం. కలెక్టర్ స్పందించి తవ్వకాలు జరగకుండా చేసి, చెరువును బాగు చేయించాలి. తహసీల్దార్ హనుమంతును వివరణ కోరగా.. చెరువులో ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్నట్లు తెలియగానే తమ సిబ్బందితో వెళ్లి అక్కడున్న ఐదు ఎక్స్‌కవేటర్లు, ఓ టిప్పర్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. పుంగనూరు రూరల్ సీఐ రాంభూపాల్ మాట్లాడుతూ.. రెవెన్యూ అధికారుల ఫిర్యాదుతో తమ సిబ్బంది అక్కడికి వెళ్లి పనులను ఆపించామన్నారు. అలాగే తహసీల్దార్ ఆదేశాలతో పనులు జరగకుండా తమ సిబ్బందిని అక్కడే బందోబస్తు పెట్టినట్లు వివరించారు.



# చిరస్థాయిగా నిలిచేలా తాండవ ఎత్తిపోతల: అయ్యన్న

నాతవరం: 'యాభై ఏళ్ల రాజకీయ జీవితంలో చిరస్థాయిగా నిలిచిపోయేలా తాండవ ఎత్తిపోతల పథకాన్ని సాధించి ఆయకట్టు భూములను సస్యశ్యామలం చేస్తా'నని సభాపతి అయ్యన్నపాత్రుడు హామీ ఇచ్చారు. పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా గొలుగొండపేట నుంచి వెదురుపల్లి వరకు రోడ్డు నిర్మాణానికిశంకుస్థాపన చేశారు. ఎత్తిపోతలకు సంబంధించిన ప్రతిపాదనలను ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేసినట్లు చెప్పారు. గబ్బాడ యార్డులో అక్రమంగా ఇసుక నిల్వ చేసిన సంస్థకు రూ. 20 కోట్ల జరిమానా విధించేలా చేశానన్నారు. గబ్బాడ యార్డులో అక్రమంగా ఇసుక నిల్వ చేసిన సంస్థకు రూ. 20 కోట్ల జరిమానా విధించేలా చేశానన్నారు. ఈ ఇసుకను రవాణా ఛార్జీలు చెల్లించి ఎవరైనా తీసుకువెళ్లవచ్చని ఈ ఇసుకను రవాణా ఛార్జీలు చెల్లించి ఎవరైనా తీసుకువెళ్లవచ్చని సూచించారు. నాతవరం మండలం లోరహదారులఅభివృద్ధిని వైకాపా ప్రభుత్వం గాలికొదిలేసిందని మండిపడ్డారు. వెదురుపల్లి, మన్యపురట్ల, కాకరాపల్లి రహదారుల నిర్మాణానికి రూ. 3 కోట్లు ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. నాయకుల మధ్య




కుమ్ములాటలు సరికాదని, పనిచేసే వారికే పదవులని స్పష్టం చేశారు. ప్రతిఒక్కరూ తెదేపా సభ్యత్వ నమోదుపై దృష్టి సారించాలని సూచించారు. ఆర్‌డీఓ రమణ, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ అన్నపూర్ణాదేవి, నాయకులు సూర్యచంద్ర, సత్యనారాయణ, రమణ, సత్తిబాబు పాల్గొన్నారు.

## పురపాలిక స్థలం కబ్జా

# షెడ్లు వేసిన వైకాపా కౌన్సిలర్లు

పెనుకొండ:వైకాపా కౌన్సిలర్లు, నాయకులు 36సెంట్ల ప్రభుత్వ స్థలం కాజేసేందుకు వేసిన షెడ్లను తొలగించకుండా అధికారులు పాలకులు చోద్యం చూస్తున్నారు. పెనుకొండ నగరపంచయాతీ పరిధిలోని 2వ వార్డులోని తిమ్మాపురంలో ఇందిరమ్మ కాలనీకి ఆనుకొని ఉన్న ఖాళీ స్థలంపై కన్నేసిన కౌన్సిలర్లు, నాడు అధికారం అండతో దాదాపు రూ.3.6కోట్లు విలవ చేసే 36సెంట్ల స్థలం కాజేసేందుకు 24షెడ్లు జనవరిలో నిర్మించేందకు సిద్ధమయ్యారు. వెంటనే 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించడంతో షెడ్ల నిర్మాణ పనులు నిలిపేశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అధికారులు వాటిని ఆ తర్వాత పట్టించుకోలేదు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 4 నెలలు గడుస్తున్నా అక్రమంగా వేసిన షెడ్లు తొలగించకపోవడం శోచనీయం. నగరపంచాయతీ ఆదాయానికి అడ్డంకిగా ఉన్న షెడ్లను తొలగించి, పంచాయతీకి ఆదాయ వనరుగా మార్చడంతో పాటు పది మంది చిరువ్యాపారులకు ఉపాధి కల్పించే విధంగా వ్యాపార సముదాయం నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. ఈషెడ్ల నిర్మాణం కారణంగా ఇందిరమ్మకాలనీలోని 175 నివాస గృహాల నుంచి వచ్చే వృథా నీరు వెళ్లే కల్వర్టు మేసివేశారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మురుగు



నీటితో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వ స్థలంలో అక్రమంగా ఏర్పాటుచేసిన షెడ్లను తొలగించి కాలనీలోని మురుగు నీరు కల్వర్టు ద్వారా బయటకు వెళ్లే విధంగా చర్యలు చేపట్టాల్సి ఉంది. షెడ్ల నిర్మాణానికి సంబంధించి పూర్తి పరిశీలించి తగిన చర్యలు చేపడతాం. ప్రధాన రోడ్డుకు ఆనుకుని ఉన్న స్థలం ఏ శాఖ పరిధిలో ఉందో తెలుసుకుని, ప్రభుత్వ స్థలానికి రక్షణ కల్పిస్తాం. అనుమతుల్లేకుండా వేసిన షెడ్లను తొలగించే విధంగా చర్యలు తీసుకుంటాం. కాలనీలో మురుగు సమస్యను పరిష్కరిస్తాం.

# 2014-19 గృహనిర్మాణ బకాయిలకు త్వరలో మోక్షం

చిత్తూరు: పేదల పక్షపాతినంటూ ఐదేళ్లూ ఊరూవాడా ప్రగల్భాలు పలికిన గత ముఖ్యమంత్రి జగన్.. బడుగు, బలహీన వర్గాలకు వెన్నుపోటు పొడిచారు. వారికి గత తెదేపా ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లకు నిధులు ఇవ్వకుండా మొండిచేయి చూపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే వారి గోడు ఆలకించింది. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు తెదేపా నాయకులతో అమరావతిలో నిర్వహించిన సమావేశంలోనూ హామీ ఇచ్చారు. సిబ్బంది క్షేత్రస్థాయి సర్వే తుదిదశకు చేరిన నేపథ్యంలో త్వరలో బిల్లులు జమయ్యే అవకాశం ఉంది. 2019లో వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాన్ని అటకెక్కించింది. తొలినాళ్లలో సర్వేచేసి నిజమైన లబ్ధిదారులకే సాయం చేస్తామని ప్రకటించింది. 2022 డిసెంబరు, 2023 జూన్‌లో రెండుసార్లు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అర్హులకే ఇళ్లు ఇచ్చారని తేలడంతో లబ్ధిదారులకు రూపాయి జమచేసి తర్వాత ఆ ఊసే మరిచారు. 2014–19 మధ్య అప్పటి సీఎం చంద్రబాబు ఎన్టీఆర్ గ్రామీణ గృహనిర్మాణ పథకం ప్రవేశపెట్టారు. కేంద్రం వాటాతో కలిపి ఇంటి నిర్మాణానికి రూ.2 లక్షలు.. ఎస్సీ, ఎస్టీలకు రూ.2.50 లక్షలు చొప్పున ఇచ్చారు. ఇల్లు కట్టుకుంటే వెంటనే బిల్లులు పడతాయని అధికారులు చెప్పడంతో నిర్మాణాలకు పేదలు ముందుకు కదిలారు. జగన్ ప్రభుత్వం రాకతో కక్షపూరితంగా వ్యవహరించింది. తిరుపతి జిల్లాలో 23,484.. చిత్తూరులో 29,093 గృహాలకు బిల్లులు చెల్లించాల్సి ఉంది. చిత్తూరు జిల్లాలోని 29,093 గృహాలకు రూ.222.10 కోట్లకుగాను 2019 నాటికి రూ.174.91 కోట్లు చెల్లించారు. తిరుపతి జిల్లాలో రూ.238.37 కోట్లలో రూ.199.31 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమచేశారు. రెండు జిల్లాల్లో కలిపి ఇప్పటికీ రూ.86.25 కోట్ల బకాయిలున్నాయి. ఇళ్లు గతంలో ఏదశలో ఉన్నాయి? ఇప్పుడు ఏదశలో ఉన్నాయి? బ్యాంకు ఖాతా పాతదేనా? ఏమైనా మార్చారా? అని తెలుసుకునేందుకు గృహ నిర్మాణ



శాఖ అధికారులు నెలరోజుల క్రితం సర్వే ప్రారంభించారు. జిల్లాలో సోమవారంతో ఇది పూర్తికాగా తిరుపతిలో ఒకట్రెండు రోజుల్లో ముగియనుంది. ఆ వెంటనే ఈ వివరాలు ప్రభుత్వానికి నివేదించనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయంలో సుముఖంగా ఉన్నందున త్వరలోనే బకాయిలు విడుదల కానున్నాయి. బైరెడ్డిపల్లె మండలం శెట్టిపల్లెకు చెందిన ఉషకు 2017లో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద ఇల్లు మంజూరైంది. మూడు విడతల్లో ఆమెకు రూ.1.07 లక్షలు మంజూరైంది. రూ.43 వేల బిల్లు రావాల్సిన తరుణంలో ఎన్నికలు వచ్చాయి. వైకాపా అధికారంలోకి వచ్చాక ఐదేళ్లూ పట్టించుకోలేదు. ఇటీవల ఆమె వివరాలను అధికారులు నమోదు చేయడంతో త్వరలో బిల్లులు వస్తాయన్న ఆనందం ఆమెలో వ్యక్తమవుతోంది.పీఎంఏవై–2.0లో 2,149 చేర్చాలని మరోవైపు గతంలో మంజూరై పునాది, అంతకన్నా ఎక్కువస్థాయిలో నిర్మాణం జరిగిన ఇళ్లను ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) 2.0లో చేర్చాలని భావిస్తున్నారు. చిత్తూరులో అత్యధికంగా 1,563, తిరుపతిలో 586 మొత్తంగా 2,149 గృహాలకు ఆమోదం లభించనుంది. దీంతో లబ్ధిదారులకు ప్రభుత్వ సాయమూ పెరుగుతుంది.

# పేరుకే మార్కెట్ యార్డులు



కదిరి: కొత్తచెరువులో 15 ఎకరాల విస్తీర్ణంలో యార్డు ఉంది. గోదాములు నిర్మించారు. వ్యవసాయ ఉత్పత్తుల క్రయవిక్రయాల ఊసే లేదు. ప్రతి బుధవారం జీవాల సంత నిర్వహిస్తున్నారు. ఏటా రూ.60 లక్షల ఆదాయం వస్తోంది. ఆదాయం సిబ్బంది జీతాలకే అన్నట్లు మారింది. రైతులు పండించిన ఉత్పత్తులను ఆరబెట్టడం, నిల్వ చేసుకోవటం, గిట్టుబాటు ధరకు అమ్ముకునేందుకు మార్కెట్ యార్డులను ఏర్పాటు చేశారు. వాటి నిర్వహణకు సిబ్బందిని నియమించారు. లక్ష్యానికి అనుగుణంగా యార్డులకు వ్యవసాయ ఉత్పత్తులు రావటం లేదు. దీంతో కేవలం జీవాల క్రయవిక్రయాల నిర్వహణ మాత్రమే సాగుతోంది. వారానికి ఒకరోజు జరిగే సంతలతో ఆదాయం వస్తున్నా నిర్వహణ, సిబ్బంది జీతాలకే యార్డులన్న భావన వ్యక్తమవుతోంది. రైతుల్లో చాలా మంది ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. మరికొందరు వ్యయప్రయాసలతో కర్ణాటకలోని వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారు. గిట్టుబాటు ధర లభించక, తూకాల్లోనూ మోసపోతున్నారు. కదిరి మార్కెట్ యార్డులో వ్యవసాయ ఉత్పత్తుల క్రయవిక్రయాలు జరగడం లేదు. డివిజన్ పరిధిలో వేరుసెనగతో పాటు ఇతర పంటలను పండిస్తున్నారు. చింతపండు వ్యాపారం బాగా జరుగుతుంది. ఆ ఉత్పత్తులు యార్డుకు వస్తున్న దాఖలాలు లేవు. ప్రతి మంగళవారం గొర్రెలు, మేకల సంత మాత్రమే నిర్వహిస్తున్నారు. ఏటా రూ.84 లక్షల ఆదాయం సమకూరుతోంది. యార్డు అందుబాటులో ఉన్నా పూర్తి స్థాయిలో వినియోగంలో లేదు. రైతులు పండించిన పంటలను మార్కెట్‌యార్డులకు తెచ్చేలా అవగాహన కల్పిస్తున్నాం. ఆసక్తి కలిగిన రైతులు యార్డుల్లోని గోదాముల్లో పంట ఉత్పత్తులను నిల్వ చేసుకోవచ్చు. ఈ ఏడాది నుంచి వేరుసెనగ విక్రయాలను మార్కెట్ యార్డులలో క్రయవిక్రయాలు సాగేలా చర్యలు తీసుకుంటాం. హిందూపురం, కదిరిలలో మిరప, చింతపండు, ధర్మవరంలో వేరుసెనగ క్రయవిక్రయాలు సాగించేలా ప్రణాళిక రూపొందిస్తున్నాం.

# 220 నీటి సంఘాలకు ఎన్నికలు



చిత్తూరు:సాగునీటి వినియోగదారుల సంఘాల(డబ్ల్యూయూఏ) ఎన్నికల నిర్వహకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఎన్నికల నిర్వహణకు కలెక్టర్ సమిత్‌కుమార్ ఆమోదంతో జిల్లా జలవనరుల శాఖ ఎస్ఈ విజయకుమార్‌రెడ్డి సోమవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. జిల్లాలో 220 సాగునీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఓటర్ల జాబితా తయారీ నుంచి పోలింగ్ ప్రక్రియను 40 రోజుల్లో ముగించేలా జలవనరుల శాఖ, రెవెన్యూ శాఖల అధికారులు దృష్టి సారించారు. ఈ ప్రక్రియ గతంలో 90 రోజులు ఉండేది. రైతు ప్రతినిధులు సభ్యులుగా ఉండే సాగునీటి వినియోగదారుల సంఘాలు 2003లో ఆవిర్భవించాయి. 2015లో ఈ ఎన్నికలు జరగ్గా కాలపరిమితి 2020తో ముగిసింది. ఆపై అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ఈ వ్యవస్థను నిర్వీర్యం చేసింది. దీంతో జలవనరులైన చెరువులు, మీడియం ప్రాజెక్టుల నిర్వహణ అటకెక్కింది. చెరువులు, ప్రాజెక్టుల పునరుద్ధరణ పనులు పూర్తిగా ఆగిపోవడంతో వీటికి ప్రస్తుతం నీరు చేరే పరిస్థితి లేదు. ఈ కారణంగా వర్షాలు సమృద్ధిగా కురిసినప్పటికీ పంటల సాగుకు సాగునీరు అందడం లేదు. ఈ క్రమంలో సాగునీటి సంఘాలను పునరుద్ధరిస్తామని కూటమి నాయకులు ఎన్నికల్లో హామీ ఇవ్వడంతో అధికారంలోకి రావడంతో అమలు దిశగా చర్యలు ప్రారంభించారు. ఎన్నికల నిర్వహణకు అధికారు లను నియమిస్తారు. ఈ నెల 21 నుంచి 31లోగా రెవెన్యూ, జలవనరుల శాఖ అధికారులు సాగునీటి సంఘాల పరిధిలోని ఓటర్ల వివరాల నమోదు, అభ్యంతరాల స్వీకరణ, 31న ఆయా సంఘాల పరిధిలో జాబితా ప్రదర్శిస్తారు.

# ఐదేళ్లలో తాగునీటి పథకాలన్నీ నిర్వీర్యం

**- ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్**

ఉరవకొండ: ఐదేళ్లల్లో వైకాపా ప్రభుత్వం పీఏబీఆర్ వద్ద ఉన్న తాగునీటి పథకాలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ధ్వజమెత్తారు. నీటి పథకాల విషయంలో దుర్మార్గాన్ని ప్రదర్శించిందన్నారు.ఆయన కూడేరు మండలం పీఏబీఆర్ వద్ద శ్రీరామరెడ్డి, కూడేరు, ఉరవకొండ తాగునీటి పథకాలను జిల్లా ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఉరవకొండ మండలం ఇంద్రావతి హంద్రీనీవా కాలువ వద్ద విలేకరులతో మాట్లాడారు. ఉరవకొండ తాగునీటి పథకానికి సత్యసాయి, శ్రీరామరెడ్డి తాగునీటి పథకాల నుంచి నీరు సరఫరా అవుతోందన్నారు. సత్యసాయి పథకంలో రెండు మోటార్లకు ఒకటి, శ్రీరామరెడ్డి పథకంలో రెండు మోటార్లకు గాను రెండు పని చేయడం లేదన్నారు. కూడేరు పథకంలోని మోటారు ద్వారా నీటిని అందిస్తున్నారన్నారు. వీటితో పాటు కొంత మేర పైపులైన్లు, రాపిడ్ శాండ్ ఫిల్టర్‌లో ఇసుక పాడయ్యిందన్నారు. విద్యుత్తు నియంత్రికలు, మోటార్ల వద్ద విద్యుత్తు పరికరాలను, శుద్ధి జరిగిన నీటిని తోడే ప్రదేశంలో 1000 హెచ్‌పీ మోటార్‌ను, ఫిల్టర్ బెడ్‌లను మార్చాల్సి ఉందన్నారు. ఉరవకొండకు ఐదేళ్లుగా కలుషిత నీటినే సరఫరా చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే మోటార్లను మార్చడంతో పాటు, ఉదిరిపికొండ నుంచి ఉరవకొండకు ప్రత్యేక తాగునీటి పైపులైన్ పనులు ప్రారంభిస్తామన్నారు. ఉరవకొండతోపాటు మరిన్ని పల్లెలకు నీటిని అందించే నింబగల్లు ఎస్ఎస్ ట్యాంకులను హెచ్ఎల్‌సీలోని తుంగభద్ర జలాలతో నింపుతున్నారని మంత్రి



పయ్యావుల కేశవ్ వెల్లడించారు. ఆ నీరు ఏటా ఫిబ్రవరి నాటికి బంద్ అవుతాయన్నారు. దీంతోనే నీటి సమస్య తలెత్తుతోందన్నారు. దీన్ని అధిగమించడానికి ఉరవకొండ మండలం ఇంద్రావతి వద్ద హంద్రీనీవా ప్రధాన కాలువ నుంచి ప్రత్యామ్నాయంగా ఆ ఎస్ఎస్ ట్యాంకులకు నీటిని సరఫరా చేసేలా ప్రణాళిక తయారు చేశామన్నారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో తాగునీటి వ్యవస్థను మెరుగు పరచడానికి రూ.62కోట్లతో ప్రతిపాదనలు రూపొందించినట్లు వివరించారు. రెండేళ్లలో ప్రతి పల్లెలోని ప్రతి ఇంటికి తాగునీటిని అందిస్తామని ఉద్ఘాటించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మురళీధర్, డీఈఈ అంజుమన్, ఏఈఈ ఐజయ్య, సత్యసాయి తాగునీటి పథకం డీఈఈ రామారావు, తహసీల్దారు మహబూబ్‌బాషా, ఎంపీడీవో రవిప్రసాద్, తెదేపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏడుకొండల దారిలో ఇదేమీ పరీక్ష గోవిందా..!

తిరుపతి:చినుకుజాడ పడగానే ఏపీఎస్‌ఆర్టీసీ ప్రాంగణం మురుగుకూపాన్ని తలపిస్తుండటంతో భక్తుల ఒళ్లు జలదరిస్తోంది. ఎంతో నిష్ఠతో ఇక్కడికి వస్తే ఆదిలోనే ఈ విషమపరీక్ష ఏమిటి గోవిందా.. అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లగేజీ, పిల్లాపాపలు, వృద్ధులను మురుగు దాటించడానికి తంటాలు పడుతున్నారు. కూటమి ప్రభుత్వంలోనైనా ప్రాంగణం ఆధునికీకరణ పనులు పట్టాలెక్కించాలం టూ విన్నవిస్తున్నారు. తిరుపతి పరిసరాల్లోని పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలకు, తిరుమల శ్రీవారి ఆలయ సందర్శనానికి వెళ్లే 60 శాతం మంది భక్తులు బస్సులనే ఆశ్రయిస్తుంటారు. తిరుపతి కేంద్రీయ బస్‌స్టేషన్ వేదికగా రాకపోకలు సాగిస్తుంటారు. ఇంతటి ప్రాధాన్యంగల ప్రాంగణం లోతట్టు ప్రాంతంలో ఉండటంతో చినుకుపడితే చాలు చెరువును తలపిస్తోంది. ప్రాంగణంలో కురిసే వర్షపునీరు మొత్తం ఏడుకొండలు బస్టాండ్ వద్దకు చేరుతోంది. తిరుమల నుంచి వచ్చే బస్సులన్నీ ఇక్కడే నిలిపివేస్తుండగా పక్కనే ఉన్న శ్రీహరి, శ్రీనివాస బస్టాండ్లు, రైల్వేస్టేషన్‌కు వెళ్లే ప్రయాణికులు వర్షపునీటిలోనే నడిచి వెళ్లాల్సిన దుస్థితి. పనుల్లో ఆలస్యం.. బస్‌స్టేషన్ ఆధునికీకరణకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. 15 అంతస్తులతో 100 ప్లాట్‌ఫామ్‌లు, షాపింగ్ మాల్, మల్టీప్లెక్స్ థియేటర్లు, హెల్త్‌కేర్ తదితర వసతులతో ప్రణాళిక



రూపొందించారు. రూ.500 కోట్ల టెండర్ ప్రక్రియ ఆలస్యం కావడంతో సమస్యలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయి. వర్షాల సమయంలో అప్రమత్తంగా ఉంటున్నాం. నీరు నిలిచిన వెంటనే బయటకు పంపే చర్యలు తీసుకుంటున్నాం. వర్షం గంటలతరబడి పడే సమయంలోనే ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అభివృద్ధి ప్రతిపాదనలు ప్రభుత్వ స్థాయిలో పరిశీలనలో ఉన్నాయి.

# ప్రభుత్వ బడుల్లో.. నిధులకు నిరీక్షణ



అనంతపురం: గత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల నిర్వహణకు నిధులు మంజూరు చేయడంలో నిర్లక్ష్యం చేసింది. నాడు–నేడు పథకానికి అరకొరగా నిధులు మంజూరు చేసి చేతులు దులుపుకొంది. నాడు–నేడు పథకానికే కాకుండా పాఠశాల నిర్వహణకు కూడా ప్రతి సంవత్సరం నిధులు విడుదల చేయాలి. ఆ దశగా వైకాపా ప్రభుత్వం ఆలోచించలేదు. దీంతో పాఠశాల నిర్వహణ భారం ప్రధానోపాధ్యాయులపై పడుతోంది. వాస్తవానికి పాఠశాలల్లో సుద్దముక్కలు, బోర్డు తుడుపుగుడ్డలు, తెల్లకాగితాలు, రిజిస్ట్రర్లు తదితర స్టేషనరీ కొనుగోలుకు పాఠశాల గ్రాంటు ప్రభుత్వం విడుదల చేస్తుంది. 100 మంది కంటే తక్కువ విద్యార్థులున్న పాఠశాలలకు రూ.10 వేలు, 100 నుంచి 250 మధ్య ఉంటే రూ.25 వేలు, 500 మంది విద్యార్థులుంటే రూ.50 వేలు, వెయ్యికి లోపుంటే రూ.75 వేలు, వెయ్యి దాటితో రూ.లక్ష చొప్పున ఈ గ్రాంటు మంజూరు చేయాలి. మూడేళ్ల నుంచి నిధులు రాకపోవడంతో ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఏడాదికి రూ.లక్ష చొప్పున ఖర్చు చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నట్లు సమాచారం రావడంతో ప్రధానోపాధ్యాయులు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఉమ్మడి అనంత జిల్లాలో 2023–24, 2024–25 సంవత్సరంలో ఒక్క రూపాయి కూడా పాఠశాల గ్రాంటు రాలేదు. 2022–23లో కేవలం 25 శాతం నిధులు వచ్చాయి. సుమారు రూ.6 కోట్ల నిధులు ఉమ్మడి జిల్లాకు ఏటా విడుదల కావాల్సి ఉంది. పాఠశాలల్లో పెద్దపెద్ద మరమ్మతులకు కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. 25 శాతం మొదటి విడతలో విడుదల చేస్తున్నట్లు సమాచారం. అయితే ఈ నిధులపై స్పష్టత రావాల్సి ఉంది.రెండేళ్ల ముందు 25 శాతం నిధులు వచ్చాయి. ఆ తరువాత నిధులు రాలేదు. ఈ సంవత్సరం నిధులు మంజూరవుతున్నట్లు తెలిసింది. రాష్ట్రవిద్యాశాఖ నుంచి నేరుగా పాఠశాలలకు ఆన్‌లైన్‌లో నిధులు విడుదల చేస్తారు. లేదా ఎస్ఎస్ఏ కార్యాలయానికి నిధులు వస్తే వెంటనే ప్రధానోపాధ్యాయుల ఖాతాకు పంపిస్తాం.

# చిరుతల మృతితో అప్రమత్తం

సోమల:జిల్లాలో రెండు పులులు మృత్యువాతపడిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తం అయ్యారు. యాదమరి మండలంలో వేటగాళ్లు పన్నిన ఉచ్చులో చిక్కి మగ చిరుత (4–5 ఏళ్లు) బలైంది. తాళ్లమడుగు సమీపంలోని బోడబండ్ల బీట్ పరిధిలో చిరుత కళేబరాన్ని గుర్తించారు. సోమల మండలంలోని ఆవులపల్లె అటవీ పరిధి గట్టువారిపల్లె సమీపంలోని చెరువుకోన అటవీ ప్రాంతంలోని లోయలో మరో చిరుత కళేబరం వెలుగు చూసింది. డీఎఫ్‌వో భరణి, ఎఫ్ఆర్వో శ్రీరాములు ఘటనా స్థలం పరిశీలించారు. పశుసంవర్ధక ఏడీ శ్రీనివాసులునాయుడు, పశువైద్యాధికారి చందనప్రియ, తిరుపతి జూపార్క్ అధికారులు, గ్రామపెద్దల సమక్షంలో కళేబరానికి పరీక్షలు నిర్వహించారు. చిరుత వేటగాళ్ల ఉచ్చులో పడిందా విద్యుత్తు తీగలు తగలి మృత్యువాత పడిందా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. లోయనుదాటే క్రమంలో జారిపడి మృతిచెందినట్లు భావిస్తున్నామని, శవపరీక్ష నివేదిక ఆధారంగా కేసు పరిశీలిస్తామని అధికారులు తెలిపారు. చిరుతకు కాళ్ల గోర్లు అలాగే ఉన్నాయని మృతిచెంది మూడు రోజులకు పైగా ఉంటుందన్నారు.

# ఆకాశంలోకి..పెరిగిన జీడిపప్పు ధరలు



సఖినేటిపల్లి:ఈ ఏడాది ఏప్రిల్ నెలలో రూ.9 వేలు ఉన్న జీడిపిక్కల బస్తా ప్రస్తుతం రూ.15 వేలు పైబడి పలుకుతోంది. ప్రస్తుతం జీడి పిక్కలు లేక పోవడంతో ధరలు పెరిగాయని, వచ్చే మార్చి నెలాఖరకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తాయని తయారీదారులు చెబుతున్నారు. ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే జీడి పిక్కలు నాణ్యత తక్కువగా ఉండి దిగుబడి తక్కువగా వస్తుందని అంటున్నారు. జీడిపప్పునకు ప్రసిద్ధి చెందిన మలికిపురం మండలం మోరి గ్రామంలో ప్రతి సీజనులో రోజుకి 300 నుంచి 400 బస్తాల పిక్కలను కొట్టి పప్పు తయారు చేస్తారు. బస్తాకి 20 కేజీల వరకు పప్పు తయారవుతుంది. అంటే దాదాపు 6 టన్నుల నుంచి 8 టన్నుల వరకు రోజూ పప్పు తయారై మార్కెట్‌లోకి వస్తుంది. పెళ్లిళ్లు, పండగల సమయాల్లో మరింత డిమాండు ఉంటుంది. ఏప్రిల్ నెలలో కిలో రూ.500 నుంచి రూ.550 ఉన్న ధర ప్రస్తుతం రూ.850 పైబడి అమ్ముతున్నారు. ఏప్రిల్ నెల నుంచి క్రమేపీ పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం రూ.880లు కూడా అమ్ముతున్నారు. దశాబ్దాలుగా 'మోరి జీడిపప్పు' రాష్ట్రవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. మోరిపోడు, మోరి గ్రామాల్లో కుటీర పరిశ్రమగా సుమారు 200 కుటుంబాలు ఈ పప్పు తయారు చేస్తున్నారు. మలికిపురం, సఖినేటిపల్లి, రాజోలు, మామిడికుదురు మండలాల్లోని పలు గ్రామాల్లో గింజలను కొట్టి పప్పుతీయడం, వలిచే పనుల్లో 2 వేల మందిపైగా మహిళలు జీవనోపాధి పొందుతున్నారు. ఇక్కడి నుంచి హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం తదితర నగరాలకు తీసుకెళ్లి విక్రయిస్తుంటారు.

# సమగ్ర భూసర్వే తప్పుల దిద్దుబాటు

చిత్తూరు :గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన సమగ్ర భూముల రీసర్వేతో రైతుల సమస్యలు పరిష్కారం కాకపోగా కొత్తవి పుట్టుకొచ్చాయి. రైతులకు ఇచ్చినభూహక్కు పత్రాల్లో కొందరికి భూ విస్తీర్ణం తగ్గిపోయాయి, సరిహద్దులు మారిపోయాయి. దీనిపై రైతులు విన్నవించినా పరిష్కరిం చలేకపో యారు. మొత్తంగా ఈ కార్యక్రమం గందరగోళంగా మారిపోయిం ది. సమస్య గుర్తించిన కూటమి ప్రభుత్వం సరిదిద్దే ప్రయత్నానికి చర్యలు చేపట్టింది. 329 రెవెన్యూ గ్రామాల్లో ..: జిల్లాలోని 28 మండలాల్లోని 329 రెవెన్యూ గ్రామాల్లో రీసర్వేను చేపట్టారు. సర్వే పూర్తయిన వాటికి ఎల్‌పీఎం నంబర్లను, ఖాతాల్ని కేటాయించారు. ఎల్‌పీఎం ఆధారంగా రిజిస్ట్రేషన్లను చేపట్టారు. నవంబరు 15 వరకు..: రెవెన్యూ గ్రామసభలు ఈ నెల 22న ప్రారంభమై నవంబరు 15 వరకూ కొనసాగనున్నట్లు జేసీ విద్యాధరి తెలిపారు. గ్రామసభలకు రీసర్వే డిప్యూటీ తహసీల్దార్, మండల సర్వేయర్, వీఆర్వో,



గ్రామ సర్వేయర్‌లు రికార్డులతో హాజరుకావాలని పేర్కొన్నారు. సభల తేదీలపై ముందుగా టాంటాం వేయాలని ఆదేశించారు.

## ఇజ్రాయెల్ ప్రతీకార దాడి చేస్తే..

# పూర్తి బాధ్యత అమెరికాదే: ఇరాన్

వాజ్‌బొల్లా అధినేత నస్రల్లా మరణం తర్వాత ఈ ఏడాది అక్టోబరు 1న ఇరాన్.. ఇజ్రాయెల్‌పై క్షిపణి దాడులతో విరుచుకుపడిన విషయం తెలిసిందే. ఈ దాడులకు ప్రతీకారం తీర్చుకునేందుకు ఇజ్రాయెల్ సన్నద్ధమవుతుందనే వార్తలతో పశ్చిమాసియాలో పరిస్థితులు నివురుగప్పిన నిప్పులా ఉన్నాయి. ఈ క్రమంలో ఇరాన్ దౌత్యవేత్త ఒకరు కీలక వ్యాఖ్యలు చేశారు. నెతన్యాహు సర్కారు తమపై ప్రతీకార దాడులకు పాల్పడితే దానికి అమెరికానే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఐక్యరాజ్యసమితికి ఇరాన్ రాయబారి అమీర్ సయీద్ ఇరావని అన్నారు. ఈ మేరకు ఆయన ఐరాస చీఫ్ ఆంటోనియా గుటెరస్, భద్రతా మండలి స్విస్ ప్రెసిడెన్సీలకు లేఖ రాశారు. ఇరాన్ క్షిపణి దాడులకు ప్రతీకారంగా ఇజ్రాయెల్ దాడుల ప్రణాళికపై తనకు అవగాహన ఉందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇటీవల ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. దీంతో బైడెన్ వ్యాఖ్యలపై అమీర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. 'తమపై ఇజ్రాయెల్ చేసే చట్టవిరుద్ధమైన సైనిక దురాక్రమణపై అమెరికా మౌనంగా ఉంటుందంటే ఆ దేశానికి మద్దతివ్వడమే అవుతుంది. బైడెన్ తాజా ప్రకటన తీవ్ర ఆందోళనకరమైనది, రెచ్చగొట్టే విధంగా ఉంది. అంతర్జాతీయ చట్టాలు, ఐరాస ప్రాథమిక సూత్రలను ఉల్లంఘిస్తూ ఇరాన్‌కు వ్యతిరేకంగా



ఇజ్రాయెల్ చేసే దురాక్రమణ చర్యలకు అమెరికా పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది' అని ఇరావని ఆ లేఖలో పేర్కొన్నారు. ఇక, అక్టోబరు 1వ తేదీన ఇరాన్ భారీ బాలిస్టిక్ క్షిపణులతో ఇజ్రాయెల్‌పై దాడులు చేసింది. వీటిల్లో కొన్ని లక్ష్యాలకు అత్యంత సమీపంలో పడ్డాయి. మిగిలిన వాటిని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు అడ్డుకొన్నాయి. దీనికి ప్రతీకార చర్య తప్పదని టెల్ అవీవ్ ఇప్పటికే స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే టెహ్రాన్‌పై దాడులకు ఇజ్రాయెల్ సైన్యాన్ని సిద్ధం చేసిందనే వార్తలు ఆందోళన రేకెత్తిస్తున్నాయి.

## ఉత్తర గాజాలో ఇజ్రాయిల్ బీభత్సం

బీరుట్ : తెల్లవారు జాము నుంచి గాజావ్యాప్తంగా ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో 33మంది పాలస్తీనియన్లు మరణించారు. వీరిలో 18మంది జాబాలియా శరణార్థ శిబిరానికి చెందిన వారే. మరోవైపు ఉత్తర గాజాలో ప్రజల బలవంతపు తరలింపు కొనసాగుతోంది. ప్రజలను బలవంతంగా అక్కడ నుండి తరలిపోయేలా ఆదేశాలు జారీ చేయడం, అలాగే మారణహోమం కొనసాగించడం ద్వారా ఉత్తర ప్రాంతాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయాలని ఇజ్రాయిల్ ప్రయత్నిస్తోందంటూ ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల కార్యాలయం ఆందోళన వ్యక్తం చేసింది. ఇదిలావుండగా, బీరుట్‌లోని దక్షిణ శివార్లలో ఇజ్రాయిల్ 12 క్షిపణులతో దాడి జరిపింది. శనివారం ఇలాగే జరిపిన దాడిలో 16మంది మరణించారు. తాజా దాడిలో ఎంతమంది చనిపోయారో ఇంకా వివరాలు తెలియరాలేదు. దక్షిణ లెబనాన్‌లో శాంతి పరిరక్షక దళాలు ఉపయోగించే టవర్‌ను ఇజ్రాయిల్ ఆర్మీ బుల్డోజర్లు నేలమట్టం చేశాయి. లెబనాన్‌లో ఐక్యరాజ్య సమితి తాత్కాలిక బలగాలు (యుఎన్‌ఐఎఫ్‌ఐఎల్)పై ఇది తాజా దాడి అని యూఎన్ పేర్కొంది. గాజాలో ఇప్పటివరకు 42,603మంది మరణించగా, 99,795మంది గాయపడ్డారు. ఉత్తర గాజాలో పరిస్థితి బీభత్సంగా వుందని యుఎన్‌ఆర్‌డబ్ల్యుఎ అధికారి వ్యాఖ్యానించారు. అనూహ్యమైన, భయానకమైన పరిస్థితులను వారు ఎదుర్కొంటున్నారని అన్నారు. గత 12మాసాల నుంచి నిరంతరంగా కొనసాగుతున్న దాడులు, పదేపదే ఒకచోట నుండి మరోచోటకు తరలింపులు, ఖాళీ చేయడం, వరుస దాడుల కారణంగా అస్తవ్యస్థమైన ప్రజా జీవనం, ప్రాణ, ఆస్తి నష్టం, విధ్వంసం, ఆహారం, నీరు లేని దారుణమైన పరిస్థితులతో ప్రజలు అల్లాడిపోతున్నారని ఐక్యరాజ్య సమితి పాలస్తీనా శరణార్థుల ప్రణాళికా విభాగం డైరెక్టర్ శామ్ రోస్ వ్యాఖ్యానించారు. గత రెండు వారాల్లో పరిస్థితులు మరీ దారుణంగా మారాయన్నారు. గాజాలో దక్షిణ, ఉత్తర, సెంట్రల్ ప్రాంతాలన్నీ లక్ష్యాలుగా మారాయన్నారు. బలవంతంగా ఇళ్లనుండి, శిబిరాల నుండి ప్రజలను



ఖాళీ చేయిస్తున్నారని అన్నారు. ఒకపక్క అటూ ఇటూ కదలకుండా వీల్లేని పరిస్థితులను సృష్టిస్తూ మరోపక్క శరణార్థ శిబిరాలపై వరుస దాడులకు దిగడంతో ప్రజలకు ఏం చేయాలో పాలుపోని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. 17 రోజుల పాటు ఆహారం, నీరు, మందులు, సహాయం లేకుండా దుర్భర పరిస్థితుల్లో జీవించాల్సి వచ్చిందని డేర్ అల్ ి చెందిన హింద్ ఖౌదరి తెలిపారు. ఉత్తర గాజాకు ఏమీ రానివ్వని పరిస్థితి నెలకొందన్నారు. ఇంత దారుణాలు నెలకొన్న పాలస్తీనియన్లు తమ పోరాటాన్ని, ప్రతిఘటనను ఆపలేదన్నారు. ఎక్కడా సురక్షితమైన ప్రాంతమంటూ లేకుండా పోయిందన్నారు. దక్షిణ లెబనాన్ గ్రామంలో ఇజ్రాయిల్ ఆర్మీ ఇండ్లను పేల్చివేసింది. భీకరంగా దాడులు జరుగుతున్నాయని, ఆ ప్రాంతంలో ముందుకు చొచ్చుకుపోవడానికి ఇజ్రాయిల్ బలగాలు ప్రయత్నిస్తున్నాయని లెబనాన్ అధికార వార్తా సంస్థ తెలిపింది. గ్రామ శివార్లలో ఇజ్రాయిల్ ట్యాంకులు కనిపిస్తున్నాయని పేర్కొంది. ఇదిలావుండగా, అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ మధ్య ప్రాచ్యంలో పర్యటన ప్రారంభించారు. గాజాలో దాడులను ఆరంభించిన తర్వాత ఇది 11వసారి పర్యటించడం. ఇజ్రాయిల్ సహా ఇతర ప్రాంతీయ నేతలతో ఆయన చర్చలు జరుపుతారు. కాల్పుల విరమణ ప్రాముఖ్యతను తెలియజేస్తారని అమెరికా విదేశాంగ శాఖ తెలిపింది.

## భారత ఆర్థిక వ్యవస్థ ముందు అతిపెద్ద సవాలు

# ఉపాధి కల్పన- నిర్మలా సీతారామన్



భారత ఆర్థిక వ్యవస్థ ముందు ఉన్న అతి పెద్ద సవాలు ఉపాధి కల్పన అని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. కొలంబియా యూనివర్సిటీలో నిర్వహించిన సదస్సులో పాల్గొన్న నిర్మలా సీతారామన్.. ఉపాధి కల్పన, ఆర్థిక వృద్ధి సహా పలు అంశాలపై మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా సవాళ్లను ఎదుర్కొంటున్న వేళ నూతన వృద్ధి అవకాశాలు అందిపుచ్చుకోవడంలో భారత్ మెరుగైన స్థానంలో ఉందన్నారు. దేశీయంగా సమర్థత పెంచుకోవడంతో పాటు.. బయటి నుంచి వచ్చే సవాళ్లను తట్టుకునేలా ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దాలను భావిస్తున్నట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. భారత్‌లోని పెట్టుబడి అవకాశాల గురించి ఆమె ప్రస్తావించారు. ఉపాధి కల్పనే దేశం ముందున్న అతిపెద్ద సవాలన్నారు. "చాలా మంది యువత డిగ్రీ పట్టాలతో బయటకు వస్తున్నారు. కానీ, తమకున్న అర్హతకు, సాధించిన ఉద్యోగానికివారు భావిస్తున్నారు. ఈ లోటును భర్తీ చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. కృత్రిమ మేధవంటి సాంకేతికతల్లో నైపుణ్యాన్ని అందించేందుకు యువతను సన్నద్ధం చేస్తోంది" అని ఆర్థిక మంత్రి అన్నారు. సదస్సులో యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్‌గురించి నిర్మలాసీతారామన్ ప్రస్తావించారు. ప్లాస్టిక్ కార్డుల నుంచి క్యూఆర్ కోడ్‌కు వేగంగా దేశం మారినట్లు ఆమె తెలిపారు. చిరు దుకాణాలు, కూరగాయల కోసం కూడా దీనిని వాడుతున్నామని అన్నారు. దీంతో, చెల్లింపులు మరింత పారదర్శకంగా మారాయని, నగదుపై ఆధారపడటం తగ్గిందన్నారు. థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నుంచి సోలార్ పవర్ వంటి రెన్యువబుల్ ఎనర్జీ వైపునకు భారత్ వేగంగా మారుతోందన్నారు.

# సీక్రెట్ బంకర్లను టార్గెట్ చేసుకున్న ఐడీఎఫ్

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. హమాస్ అధినేత యాహ్యా సిన్వర్‌ను హత్యతో ఈ దాడులు మరింత ఉద్రిక్తంగా మారాయి. హెజ్ బొల్లాకు చెందిన సీక్రెట్ బంకర్‌ను గుర్తించినట్లు ఐడీఎఫ్ ప్రకటించింది. ఈ మేరకు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ అధికార ప్రతినిధి డేనియల్ హగారీ ఒక వీడియో ప్రకటనను విడుదల చేశారు. "హెజ్‌బొల్లా ఆర్థిక మూలాలపై దాడులు కొనసాగుతున్నాయి. రాత్రి జరిపిన దాడుల్లో బంకర్‌ను ధ్వంసం చేశాం. అందులో భారీగా నగదు, బంగారాన్ని గుర్తించాం. ఇజ్రాయెల్‌పై దాడికి ఆ డబ్బునే వాడుతున్నారు. అంతేకాకుండా, బీరుట్ సిటీలో మరో సీక్రెట్ బంకర్ ఉంది. అల్-సాహెల్ ఆసుపత్రి కింద ఉన్న ఆ బంకర్‌లో వందల మిలియన్ల కొద్దీ డాలర్లు, బంగారం గుట్టలు ఉన్నట్లు తెలిసింది. దానిపై మేం ఇంకా దాడి చేయలేదు" అని హగారీ తెలిపారు. ఆ బంకర్‌లో 500 బిలియన్ డాలర్ల నగదు (భారత కరెన్సీలో దాదాపు రూ.4,200కోట్లకు పైమాటే), బంగారం గుట్టలు ఉన్నట్లు అంచనా వేస్తున్నామని హగారీ తెలిపారు. ఈ సందర్భంగా బంకర్ ఉన్న ప్రాంతం మ్యాప్‌ను కూడా చూపించారు. ఈ ప్రాంతంపై తాము దృష్టిపెట్టినట్లు తెలిపారు. అయితే, తమ యుద్ధం హెజ్‌బొల్లాతో మాత్రమేనని, లెబనీస్ పౌరులతో కాదని మరోసారి స్పష్టం చేశారు. ఇకపోతే,





సీక్రెట్ బంకర్ ఉన్న ప్రాంతంలోని ఆసుపత్రిపై తాము దాడి చేయబోమనని ఐడీఎఫ్ తెలిపింది. దీంతో, అక్కడి అధికారులు హాస్పిటల్ ను ఖాళీ చేయిస్తున్నారు. హెజ్ బొల్లా ఆర్థిక కార్యకాలాపాలకు ఆర్థికంగా అండగా ఉండే ప్రజలు వెంటనే వెళ్లిపోవాలని ఐడీఎఫ్ ప్రకటించింది. లెబనాన్ వ్యాప్తంగా ఉన్న 'అల్ ఖర్ద్ అల్ హసన్' బ్రాంచీలను లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు చేస్తోంది. కాగా.. అల్ ఖర్ద్ అల్ హసన్ గ్రూపు హెజ్ బొల్లాకు నిధులు సమర్పిస్తోంది. దానికి దాదాపు 30 బ్రాంచీలు ఉన్నాయి. అవన్నీ బీరూట్ లోని రద్దీ ప్రాంతంలో ఉండటంతో ఆందోళనలు నెలకొన్నాయి.

## ఆగని డ్రాగన్ కవ్వింపు చర్యలు.. తైవాన్ సమీపంలో ఫైర్ డ్రిల్..!



తైవాన్ జలసంధిలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇటీవల తైవాన్ చుట్టూ బీజింగ్‌కు చెందిన 153 యుద్ధ విమానాలు చక్కర్లు కొట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా చైనాలోని దక్షిణ ఫుజియాన్ ప్రావిన్స్ తీరంలో పీఎల్‌ఏ దళాలు లైవ్ ఫైర్- డ్రిల్‌ను నిర్వహిస్తున్నాయి. ఈ ప్రాంతం తైవాన్‌కు అత్యంత సమీపంలో ఉండటం గమనార్హం. చైనాకు చెందిన మారిటైమ్ సేఫ్టీ అడ్మినిస్ట్రేషన్ దీనిపై సమాచారం ఇస్తూ.. "ఫుజియాన్ ప్రావిన్స్‌లోని పింగ్టాన్ దీవుల సమీపంలో ఉదయం 9 గంటల నుంచి ఒంటి గంట వరకు లైవ్ ఫైర్ డ్రిల్ జరుగనుంది. నౌకలు ఆ ప్రాంతానికి దూరంగా ఉండాలని హెచ్చరిస్తున్నాం" అని పేర్కొంది. అంతకు మించి ఎటువంటి వివరాలను వెల్లడించలేదు. ఇవి చైనా వార్షిక యుద్ధ విన్యాసాల్లో భాగమని, వాటిని జాగ్రత్తగా గమనిస్తున్నామని తైవాన్ రక్షణ మంత్రిత్వశాఖ పేర్కొంది. ఈ చర్యలతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగే అవకాశాలను తోసిపుచ్చలేమని వెల్లడించింది. భాగమని బీజింగ్ ఎప్పటి నుంచో వాదిస్తోంది. ఇటీవల ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. గతవారం తమ దేశం చుట్టూ 153 చైనా సైనిక విమానాలు చక్కర్లు కొట్టినట్లు తైవాన్ రక్షణశాఖ వెల్లడించింది. ఇదే సమయంలో యుద్ధానికి సిద్ధం కావాలని చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ తమ దళాలకు పిలుపునిచ్చినట్లు అక్కడి మీడియా సంస్థలు పేర్కొన్నాయి.


## ఫోన్‌లో నెట్‌వర్క్ సరిగ్గా లేకపోవడానికి కారణాలు ఇవే.. ఇలా చేయండి



ప్రస్తుతం చాలా మంది స్మార్ట్‌ఫోన్‌లు వాడుతున్నారు. ఆఫీస్ వర్క్ దగ్గర్నుంచి పర్సనల్ వర్క్ వరకు ఫోన్ నే వినియోగిస్తున్నారు. దీని సహాయంతో మీరు కాల్స్‌లో మాట్లాడవచ్చు. అలాగే ఇంటర్నెట్‌ను బ్రౌజ్ చేయవచ్చు. కానీ, కొన్నిసార్లు ఫోన్‌లో నెట్‌వర్క్ సమస్య తలెత్తుతుంది. నెట్‌వర్క్ సమస్య నేడు చాలా మంది అనుభవిస్తున్నారు. అప్పుడు మీ ముఖ్యమైన పని ఆగిపోతుంది. నెట్‌వర్క్ లేకపోవడం ప్రధాన కారణాల గురించి తెలుసుకుందాం. మీ ఫోన్ నెట్‌వర్క్‌ను ఎలా పెంచుకోవాలో తెలుసుకుందాం. స్మార్ట్‌ఫోన్ నెట్‌వర్క్ సరిగ్గా లేకుంటే ఫోన్ యాంటెన్నా దెబ్బతిన్న కారణంగా సంభవించవచ్చు. దీంతో ఫోన్ సిగ్నల్ బలహీనపడుతుంది. ఇది కాకుండా, కొన్నిసార్లు లిఫ్ట్‌లో ఉండటం వల్ల కూడా ఫోన్‌లో నెట్‌వర్క్ సమస్యలు తలెత్తుతాయి. కొన్నిసార్లు ఫోన్ సాఫ్ట్‌వేర్‌లో ఒక బగ్ ఉంటుంది. ఇది నెట్‌వర్క్ సంబంధిత సమస్యలను కలిగిస్తుంది. మీ ఫోన్ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ కాకపోతే నెట్‌వర్క్ సమస్య ఉండవచ్చు. అందుకే ఎప్పటికప్పుడు అప్ డేట్ ఉందో లేదో చెక్ చేసుకోవాలి. కొన్నిసార్లు భవనాలు, మెటల్ వస్తువులు లేదా ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల గోడలు నెట్వర్క్ సిగ్నల్‌తో జోక్యం చేసుకోవచ్చు. కొన్ని చోట్ల నెట్‌వర్క్ కవరేజీ సరిగా లేకపోవడంతో ఫోన్ సిగ్నల్ బలహీనంగా ఉంది. కార్డ్ కారణంగా ఫోన్‌లో నెట్‌వర్క్ సమస్యలు కూడా ఉండవచ్చు. మీ %జూ×వీ% కార్డ్ వదులుగా లేదా దెబ్బతిన్నట్లయితే, నెట్‌వర్క్ సరిగ్గా ఉండదు. అటువంటి పరిస్థితిలో మీరు సిమ్ కార్డ్‌ని తనిఖీ చేసి, అదే నంబర్‌తో వేరే సిమ్‌ని కొనుగోలు చేయాలి.

## తైవాన్ దిగ్బంధం లక్ష్యంగా


# చైనా సైనిక విన్యాసాలు



తైవాన్ దిగ్బంధం లక్ష్యంగా చైనా సైనిక విన్యాసాలుబీజింగ్ తైవాన్ ద్వీపం చుట్టూ పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్ఏ) కి చెందిన సంయుక్త ఆర్మీ, నేవీ, వైమానిక, రాకెట్ ఫోర్స్ దళాల విన్యాసాలను ప్రారంభించినట్టు చైనా సైనిక ప్రతినిధి సోమవారం ప్రకటించాడు. ఈ మిశ్రమ విన్యాసాలు చైనా బలగాల ఉమ్మడి సామర్థ్యాలను పరీక్షిస్తాయని, తైవాన్ ద్వీపంలోని వేర్పాటువాద శక్తులకు హెచ్చరికగా ఉపయోగపడతాయని పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ ఈస్టర్న్ థియేటర్ కమాండ్ ప్రతినిధి సీనియర్ కెప్టెన్ లి జి చెప్పాడు. "అక్టోబర్ 14న, పీఎల్ ఏ ఈస్టర్న్ థియేటర్ కమాండ్ తైవాన్ జలసంధి, ఉత్తర, దక్షిణ ప్రాంతాలలో 'జాయింట్ స్వోర్డ్-2024బి' కోడ్ పేరుతో సంయుక్త సైనిక విన్యాసాలను నిర్వహించడానికి దాని సైన్యం, నౌకాదళం, వైమానిక దళం, రాకెట్ ఫోర్స్ దళాలను పంపుతోంది" అని లీ ప్రకటించాడు.నౌకలు, విమానాలు వివిధ దిశల నుండి తైవాన్‌కు చేరుకుని వివిధ శక్తులు సమన్వయాన్ని అభ్యసించడానికి వీలు కల్పిస్తాయి. ఈ విన్యాసాలు "సముద్ర-వాయు పోరాట-సన్నద్ధత పెట్రోలింగ్‌లు, కీలకమైన ఓడరేవులు, ప్రాంతాల దిగ్బంధనాలు, సముద్ర, భూ లక్ష్యాలపై దాడులు, అలాగే ఉమ్మడిగా సమగ్ర ఆధిపత్యాన్ని సాధించడం, థియేటర్ కమాండ్ దళాల ఉమ్మడి కార్యకలాపాల సామర్థ్యాలను పరీక్షించడం"పై దృష్టి పెడతాయని కెప్టెన్ జి ఆ ప్రకటనలో చెప్పాడు."ఈ డ్రిల్ 'తైవాన్ ఇండిపెండెన్స్' దళాల వేర్పాటువాద చర్యలకు వ్యతిరేకంగా కఠినమైన హెచ్చరికగా కూడా పనిచేస్తుంది," అని లి నొక్కిచెప్పాడు. "దేశ సార్వభౌమాధికారం, జాతీయ ఐక్యతను కాపాడటానికి" ఈ విన్యాసాలు అవసరమని ఆయన చెప్పాడు. తైవాన్ రక్షణ మంత్రిత్వ శాఖ తైవాన్ చుట్టూ "25 పిఎల్ ఏ విమానాలు, 7 పిఎల్ ఏ నేవీ నౌకలు, 4 అధికారిక నౌకలు" పని చేస్తున్నాయని ప్రకటించింది. దానికి ప్రతిస్పందనగా తైవాన్ తన యుద్ధ విమానాలను, నౌకాదళ నౌకలను, క్షిపణి వ్యవస్థలను మోహరించింది.తైవాన్ నాయకుడు లై చింగ్-తే చేసిన "తైవాన్ స్వాతంత్ర్యం" ప్రకటనను చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఖండించిన కొద్ది రోజుల తర్వాత ఈ సైనిక విన్యాసాలు జరుగుతున్నాయి. గురువారం నాడు లై చింగ్-తే ఒక ప్రసంగంలో బీజిం గ్‌కు తైవాన్ ద్వీపంపై ఎటువంటి అధికారం లేదని, "తైవాన్‌కు ప్రాతి నిధ్యం వహించే హక్కు చైనాకు లేదు" అని లై నొక్కిచెప్పాడు. చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ తన రాజకీయ ప్రయోజనాల కోసం తైవాన్ జలసంధిలో ఉద్రిక్తతలను రెచ్చగొట్టేలా లై ప్రకటనలు చేశారని విమర్శించాడు. లై వేర్పాటువాద ప్రకటనలను బీజింగ్ గతంలో ఖండించింది. 1949లో చైనీస్ అంతర్యుద్ధం ముగిసినప్పటి నుంచి కమ్యూనిస్టుల చేతిలో ఓడిపోయిన కోమింటాంగ్ దళాల చివరి అవశేషాలకు నిలయంగా వున్న తైవాన్ వాస్తవంగా స్వయం-పరిపాలనలో ఉంది. ప్రపంచంలో 12 దేశాలు మాత్రమే ఈ ద్వీపాన్ని సార్వభౌమ దేశంగా గుర్తించాయి. బీజింగ్ వన్-చైనా సూత్రాన్ని కొనసాగిస్తుంది. తైవాన్‌ను చైనా భూభాగంతో విడదీయరాని భాగమని చైనా పరిగణిస్తుంది.

# 'విద్యుత్ యుగం' అగ్రగామిగా చైనా

ప్రపంచ ఇంధన మార్కెట్ చైనా నేతృత్వంలోని కొత్త 'విద్యుత్ యుగం'లోకి ప్రవేశిస్తోందని, దశాబ్దం చివరి నాటికి శిలాజ ఇంధన డిమాండ్ గరిష్ట స్థాయికి చేరుకుంటుందని ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ (ఐఈఏ) తెలిపింది. పరిశ్రమలు, ఎలక్ట్రిక్ వాహనాలు, డేటా సెంటర్ల ద్వారా బ్యాటరీలు, సోలార్ ప్యానెల్‌ల ఉత్పత్తి పెరగడంతో స్వచ్ఛమైన శక్తి ఉత్పత్తి 'అపూర్వమైన వేగం'తో పురోగమిస్తున్నదని బుధవారం ప్రచురించిన వార్షిక వరల్డ్ ఎనర్జీ ఔట్‌లుక్‌లో ఐఈఏ పేర్కొంది.ప్రపంచంలోని అగ్ర చమురు వినియోగదారుల్లో ఒకరిగా మిగిలిపోయినప్పటికీ, 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా వ్యవస్థాపించిన మొత్తం పునరుత్పాదక శక్తి సామర్థ్యంలో చైనా దాదాపు 60 శాతం వాటాను కలిగి ఉంటుందని ఐఈఏ పేర్కొంది. చైనా సౌర ఉత్పత్తి మాత్రమే రాబోయే దశాబ్దం నాటికి అమెరికా మొత్తం విద్యుత్ డిమాండ్‌ను అధిగమించే అవకాశం ఉంది. ఐఈఏ ప్రకారం, ఉక్రెయిన్, మధ్యప్రాచ్యంలోని సంఘర్షణలు ప్రపంచ ఇంధన వ్యవస్థపై ఒత్తిడిని పెంచటం వల్ల 'క్లీనర్, మరింత సురక్షితమైన సాంకేతికతల' అభివృద్ధిని వేగవంతం చేయడానికి పెట్టుబడి అవసరాన్ని బహిర్గతం చేశాయి."ఇందన చరిత్రలో, మేము బొగ్గు యుగం, చమురు యగాన్ని చూశాం" అని ఐఈఏ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాతిహ్ బిరోల్ వివరించాడు. 'మేము ఇప్పుడు విద్యుత్ యుగంలోకి వేగంగా కదులుతున్నాం. ఇది ప్రపంచ ఇంధన వ్యవస్థ ముందుకు సాగడాన్ని నిర్వచిస్తుంది. ఇది ఎక్కువగా విద్యుత్తు స్వచ్ఛమైన వనరులపై ఆధారపడి ఉంటుంది' అని ఆయన చెప్పాడు. గతేడాది ప్రపంచ వ్యాప్తంగా 560 గిగావాట్ల (జిడబ్ల్యూ) కంటే ఎక్కువ పునరుత్పాదక శక్తి సామర్థ్యంతో సహా, రికార్డు స్థాయిలో క్లీన్ ఎనర్జీ



వచ్చిం దని ఐఈఏ తెలిపింది. ప్రపంచ వ్యాప్తంగా క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టుల్లో ఏటా దాదాపు 2 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతున్నారని, శిలాజ ఇంధనాలపై పెట్టుబడి పెట్టే మొత్తం దాదాపు రెట్టింపు అవుతుందని పారిస్ ఆధారిత సంస్థ తెలిపింది."అనేక దేశాల్లో ఆసక్తిని పెంచుతున్న అణుశక్తితో కలిసి, తక్కువ ఉద్గారాల మూలాలు 2030కి ముందు ప్రపంచంలోని విద్యుత్‌లో సగానికి పైగా ఉత్పత్తి చేయడానికి సిద్ధంగా ఉన్నాయి" అని నివేదిక పేర్కొంది. అదే సమయంలో, ఐఈఏ ప్రకారం, శిలాజ ఇంధనాల కోసం డిమాండ్ ఇప్పటికీ దశాబ్దం చివరి నాటికి గరిష్ట స్థాయికి చేరుకోవచ్చని అంచనా వేయబడింది. ఎందుకంటే స్వచ్ఛమైన శక్తి విస్తరణ, సాంకేతికతలు దేశాల్లో ఏకరీతిగా లేదు.' 'క్లీన్ ఎనర్జీ ట్రాన్సిషన్స్ వెనుక పెరుగుతున్న మొమెంటం' ఉన్నప్పటికీ, 2050 నాటికి కార్బన్ న్యూట్రల్‌గా మారాలనే లక్ష్యంతో సాగుతున్న ప్రపంచం 'ఆ సదిశకు ఇంకా చాలా దూరంలో ఉంది' అని ఐఈఏ తెలిపింది.

## ఉద్రిక్తతల నడుమ ఉక్రెయిన్‌కు అమెరికా రక్షణ మంత్రి




కీవ్: రష్యాతో కొనసాగుతున్న ఉద్రిక్తతల నడుమ అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ ఉక్రెయిన్ రాజధాని కీవ్ చేరుకున్నారు. ఉక్రెయిన్ భద్రతకు అమెరికా కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ పర్యటనలో లాయిడ్ ఆస్టిన్ ఉక్రేనియన్ నేతలతో ఉన్నత స్థాయి చర్చల్లో పాల్గొంటారు. తన పర్యటన సందర్భంగా ఆస్టిన్ ఒక ట్విట్టర్ పోస్టులో 'అంతర్జాతీయ సమాజంతో పాటు యునైటెడ్ స్టేట్స్ ఉక్రెయిన్‌కు అండగా నిలుస్తుందని తెలియజేయడానికే తాను నాల్గవసారి ఉక్రెయిన్‌కు తిరిగివచ్చానని' తెలిపారు. మరోవైపు రక్షణ కార్యదర్శి లాయిడ్ జె. ఆస్టిన్ ఉక్రెయిన్‌కు చేరుకున్నారని, ఉక్రెయిన్ స్వాతంత్ర్య పోరాటానికి యునైటెడ్ స్టేట్స్ మద్దతును పునరుద్ఘాటించారని పెంటగాన్ ఒక ప్రకటనలో పేర్కొంది. రష్యా దురాక్రమణ నుండి ఉక్రెయిన్‌కు అవసరమైన భద్రతా సహాయాన్ని అందించడానికి యూఎస్ కట్టుబడి ఉందని పెంటగాన్ తెలిపింది.

## అల్లు అర్జున్ పుష్ప-2.. అప్పుడే వెయ్యి కోట్లు దాటేసింది!



ఐకాన్ స్టార్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న చిత్రం పుష్ప 2: ది రూల్. సుకుమార్-బన్నీ కాంబోలో వస్తోన్న ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. పుష్ప పార్ట్-1కు సీక్వెల్‌గా ఈ మూవీని తెరకెక్కించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ ఏడాది డిసెంబర్ 6న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో రిలీజ్ కానుంది. పుష్ప-2 విడుదలకు ఇంకా 40 రోజులకు పైగా సమయం ఉంది. అప్పుడే ఈ మూవీ వెయ్యి కోట్లకు పైగా బిజినెస్ జరిగినట్లు తెలుస్తోంది. ప్రీ రిలీజ్ బిజినెస్ ద్వారా దాదాపు రూ.1085 కోట్ల వరకు జరిగినట్లు సమాచారం. వీటిలో థియేట్రికల్‌తో పాటు డిజిటల్ రైట్స్ హక్కులు కూడా భారీ ధరకు అమ్ముడయ్యాయి. దీంతో రిలీజ్‌కు ముందే ప్రీ బిజినెస్ ద్వారా వెయ్యి కోట్లకు పైగా రాబట్టింది. పుష్ప-2 థియేట్రికల్ రైట్స్ దాదాపు రూ.660 కోట్లకు అమ్ముడైనట్లు తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాలు గరిష్టంగా రూ. 220 కోట్లు కాగా.. ఈ సినిమా నార్త్ ఇండియా రైట్స్ రూ.200 కోట్లు, తమిళం రూ.50 కోట్లు, కర్ణాటకలో రూ.30 కోట్లు, కేరళలో రూ.20 కోట్లు థియేట్రికల్ రైట్స్ అమ్ముడయ్యాయి. ఈ సినిమా ఓవర్సీస్ మార్కెట్ హక్కులను దాదాపు 140 కోట్ల రూపాయలకు విక్రయించారు. ఇక డిజిటల్, శాటిలైట్ హక్కులతో సహా నాన్-థియేట్రికల్ రైట్స్ మొత్తం రూ. 425 కోట్లకు అమ్ముడయ్యాయి. శాటిలైట్ హక్కుల కోసం రూ. 85 కోట్లు, మ్యూజిక్ రైట్స్ రూ. 65 కోట్లు, నెట్‌ఫ్లిక్స్ ఓటీటీ డిజిటల్ రైట్స్ దాదాపు రూ. 275 కోట్లకు దక్కించుకుంది. అన్ని కలిపి ఈ మూవీ థియేట్రికల్, నాన్ థియేట్రికల్ కలిపి రూ. 1085 కోట్లు బిజినెస్ జరిగింది. అయితే ఈ స్థాయిలో ప్రి రిలీజ్ బిజినెస్ ఇప్పటి వరకు ఏ సినిమాకు జరగలేదు. ఈ పాన్ ఇండియా చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఏ హీరోకు లేనంతగా అల్లు అర్జున్‌కు ఉన్న క్రేజ్ వల్లే ఈ రేంజ్‌లో బిజినెస్ జరిగినట్లు తెలుస్తోంది. కాగా.. ఈ చిత్రం రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రంలో ఫహద్ ఫాసిల్, సునీల్, అనసూయ భరద్వాజ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమను మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది.

## భారీ బడ్జెట్ అయినా.. అలాంటి సినిమాలకు

# నో చెప్పేస్తా: నిత్యా మేనన్



కెరీర్ ప్రారంభం నుంచి నటనకు ప్రాధాన్యమున్న పాత్రలను ఎంచుకుంటూ ప్రేక్షకులను అలరిస్తున్నారు నిత్యా మేనన్. ఇటీవల జరిగిన 70వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో ఉత్తమ నటిగా పురస్కారాన్ని అందుకున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన ఎంపికల గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'జాతీయ అవార్డు వస్తుందని నేను ఊహించలేదు. ప్రతి పాత్రకు గుర్తింపు రావాలని కోరుకోలేదు. ఎందుకంటే నేను ఎంచుకున్న రంగం అలాంటిది. నేను పోషించిన పాత్ర నాకు సంతోషాన్నిస్తే చాలనుకున్నా. దాన్ని దృష్టిలో పెట్టుకొనే పాత్రలను ఎంపిక చేసుకున్నా. భారీ బడ్జెట్‌తో తీసే మసాలా సినిమాల్లో అవకాశం వచ్చినా నో చెప్పేస్తా. అలాంటి పాత్రలంటే నాకు ఆసక్తి ఉండదు. మంచి పాత్ర అయితే చిన్న సినిమానైనా అంగీకరిస్తా. అది ఎప్పుడు ప్రారంభమవుతుందా అని ఆసక్తిగా ఎదురుచూస్తా. అందరూ అనుసరిస్తున్న మార్గంలోనే నేను కూడా వెళ్లాలన్న రూల్ లేదు కదా..” అని అన్నారు. 'దయచేసి చప్పట్లు కొట్టొద్దు': వైద్యురాలి హత్యాచార ఘటనపై శ్రేయా ఘోషల్ గీతం ధనుష్ హీరోగా, నిత్యా మేనన్, రాశీ ఖన్నా ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'తిరు'(తిరుచిట్రంబళం). 2022లో విడుదలైంది. 'తిరు' పేరుతో తెలుగు ప్రేక్షకులనూ ఆకట్టుకుంది. ఈ సినిమాలో నిత్యా మేనన్ పాత్ర ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. మిత్రన్ జవహర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో కుటుంబ బంధాల మధ్య ప్రేమ ఆప్యాయతలను చక్కగా చూపించారు. ఈ చిత్రంలో అద్భుతమైన నటనకు గాను నిత్య జాతీయ అవార్డు అందుకున్నారు. ప్రస్తుతం ఆమె పాండిరాజ్ దర్శకత్వంలో విజయ్ సేతుపతితో కలిసి ఓ సినిమా చేస్తున్నారు. అలాగే 'గోల్డెన్ వీసా'లోనూ నటిస్తున్నారు. దీనితోపాటు ధనుష్ సరసన 'ఇడ్లీకడై'లో చేస్తున్నారు. ధనుష్ స్వీయ దర్శకత్వంలో.. గ్రామీణ నేపథ్య కథతో ఇది రూపొందుతోంది.


## మోస్ట్ పాపులర్ హీరోగా విజయ్.. రెండోస్థానంలో ప్రభాస్





ఆర్మాక్స్ మీడియా సంస్థ సినీస్టార్స్‌కు సంబంధించిన ర్యాంకులను ప్రకటిస్తుంది. హీరో, హీరోయిన్ల క్రేజ్‌ను ఆధారంగా ప్రతినెలా మోస్ట్ పాపులర్ స్టార్స్ పేరిట టాప్ టెన్ జాబితాను విడుదల చేస్తుంది. తాజాగా సెప్టెంబర్ నెలకు సంబంధించి ఆ జాబితాను విడుదల చేసింది. మోస్ట్ పాపులర్ మేల్‌స్టార్స్‌లో విజయ్ మొదటిస్థానంలో నిలవగా, రెబల్‌స్టార్ ప్రభాస్, షారూఖ్‌ఖాన్ 2, 3 స్థానాల్లో నిలిచారు. ఆ తర్వాత అజిత్‌కుమార్, జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్, మహేష్‌బాబు, అక్షయ్ కుమార్, రామ్‌చరణ్, సల్మాన్‌ఖాన్ ఉన్నారు. మొదటిస్థానంలో నిలిచిన విజయ్ ఇటీవల 'ది గోట్' మూవీతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. మోస్ట్ పాపులర్ ఫీమేల్ స్టార్స్ జాబితాలో సమంత టాప్‌లో నిలిచారు. రెండు, మూడు స్థానాల్లో బాలీవుడ్ భామలు ఆలియాభట్, దీపికా పదుకొణె నిలిచారు. ఆ తర్వాత వరుసగా నయనతార, త్రిష, శ్రద్ధాకపూర్, కాజల్ అగర్వాల్, సాయిపల్లవి, రష్మిక మందన్నా, పదోస్థానంలో గేమ్‌ఛేంజర్ హీరోయిన్ కియారా అద్వానీ నిలిచారు. సమంత ప్రస్తుతం 'సిటాడెల్ హన్నీ బన్నీ' ఇండియన్ వర్షన్‌లో కనిపించారు. ఇటీవల ఈ వెబ్‌సిరీస్ ట్రైలర్ కూడా రిలీజ్ చేశారు. రెండోస్థానంలో నిలిచిన ఆలియాభట్ ఇటీవలే 'జిగ్రా' మూవీతో ప్రేక్షకులను పలకరించారు. మూడోస్థానంలో నిలిచిన దీపికా పదుకొణే 'కల్కి' సినిమాతో అభిమానులను అలరించిన విషయం తెలిసిందే.

## బాలయ్య 109.. ఈ రెండు రిలీజ్ డేట్లు... ఒకటి ఫిక్స్...!



నందమూరి నటసింహం బాలకృష్ణ కెరీర్ పరంగా ప్రస్తుతం తిరుగులేని ఫామ్‌లో ఉన్నాడు. అఖండ - వీరసింహారెడ్డి - భగవంత్ కేసరి మూడు సినిమాలు సూపర్ హిట్ అయ్యాయి. అసలు బాలయ్య సినిమా వస్తోందంటే బాక్సాఫీస్ దగ్గర హంగామా మామూలుగా లేదు. ప్రస్తుతం బాలయ్య లైన ప్ కూడా చాలా స్ట్రాంగ్ గా ఉంది. ఈ క్రమంలోనే బాలయ్య హీరోగా దర్శకుడు కొల్లి బాబీతో చేస్తున్న భారీ యాక్షన్ సినిమా గురించి అందరికీ తెలిసిందే. ఈ సినిమాబాలయ్య కెరీర్ లో 109వ సినిమాగా రాబోతుండగా భారీ హైప్ దీనిపై నెలకొంది. ఇక చిరంజీవి తో సంక్రాంతి కానుకగా వాల్తేరు వీరయ్య లాంటి బ్లాక్ బస్టర్ సినిమాను తెరకెక్కించిన తర్వాత ఫామ్ లోకి వచ్చిన బాబి ఇప్పుడు వెంటనే బాలయ్య తో ఈ క్రేజీ ప్రాజెక్టు ను తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ఇప్పుడు శరవేగంగా జరుగుతోంది. ఈ క్రేజీ ప్రాజెక్టు నుంచి ఈ దీపావళి కానుకగా క్రేజీ అప్డేట్స్ కూడా రాబోతున్నాయి. ఈ సినిమా ను ముందు నుంచి వచ్చే సంక్రాంతి కానుకగా రిలీజ్ చేయాలని చూస్తున్నారు. అయితే సంక్రాంతి బరిలో ఎప్పుడు ఈ సినిమా రిలీజ్ అనే దానికి సరైన క్లారిటీ లేదు. ఇక లేటెస్ట్ సమాచారం ప్రకారం రెండు డేట్లు ఇప్పుడు బాలయ్య 109 కోసం అయితే పరిశీలనలో ఉన్నాయట. జనవరి 9 లేదా 12 తేదీలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. బాలయ్య కు ముహూర్తాల పట్టింపు బాగా ఎక్కువ . రిలీజ్ డేట్ ఏది కన్ ఫార్మ్ చేయాలన్నా ముందుగా బాలయ్య తో ఓ మాట చెప్పాల్సి ఉంటుంది. ఈ సినిమాకు థమన్ సంగీతం అందిస్తున్నాడు అలాగే సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ నిర్మాణం వహిస్తున్నారు.

## సాయంత్రం పూట

# వీటిని తింటే హార్ట్ ఎటాక్ రాదు..!



ఈరోజుల్లో చాలామంది, అనేక రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ముఖ్యంగా, హృదయ సంబంధిత సమస్యలతో, చాలామంది సఫర్ అవుతున్నారు. హృదయ సమస్యలు ఏమి లేకుండా, ఆరోగ్యంగా ఉండాలంటే కచ్చితంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. సాయంత్రం పూట, వీటిని తీసుకుంటే హార్ట్ ఎటాక్ రాదు. చెడు కొలెస్ట్రాల్ కూడా కరిగిపోతుందని ఆరోగ్య నిపుణులు చెప్పడం జరిగింది.. ఆరోగ్య నిపుణులు చెప్పిన అద్భుతమైన విషయాలను ఇప్పుడు మనం చూద్దాం. ఈరోజుల్లో చాలామంది, ఆహారం తీసుకునే విధానంలో తప్పులు చేస్తున్నారు. జంక్ ఫుడ్ వంటి వాటిని ఎక్కువగా తింటున్నారు. అలానే, వ్యాయామం చేయడం కూడా చాలామంది మానేశారు. చాలామంది, ఈరోజుల్లో అన్నం తినడం కూడా మానేశారు. పైగా ఫ్యాట్ ఉండే వాటిని తినట్లేదు. కేవలం ప్రోటీన్ మాత్రమే తీసుకుంటున్నారు. ప్రోటీన్ ఎక్కువగా మనకి మాంసాహారం ద్వారా దొరుకుతుంది. అలానే గుడ్లు కూడా ప్రోటీన్ ఉంటుందని, చాలామంది తింటూ ఉంటారు. శాకాహారులు ఏం చెయ్యాలి..? వాళ్లకి కూ డా ఎక్కువ ప్రోటీన్ ఉండే ఆహార పదార్థాలు ఉన్నాయి. వేరుశనగలో ఎక్కువ ప్రోటీన్ ఉంటుంది. అన్నిటికంటే కూడా, వేరుశనగలో ఎక్కువ ప్రోటీన్ ఉంటుంది. సోయాలో కూడా ఎక్కువ ప్రోటీన్ ఉంటుంది. రాజ్మాలో కూడా, ప్రోటీన్ ఎక్కువ ఉంటుంది. ఈ మూడిట్లో కూడా ఎక్కువ ప్రోటీన్ ఉంటుంది. కాబట్టి, శాఖాహారులు ప్రోటీన్ ఎక్కువ వుండే, ఆహార పదార్థాలను తీసుకోవాలంటే, ఈ మూడు తీసుకోవచ్చు. అన్నం తీసుకోకుండా అన్నానికి బదులుగా, క్యాలరీలు అంతే సమానంగా ఉండే వాటిని మనం తీసుకుని ఆరోగ్యంగా ఉండొచ్చు. ఇలా అన్నం మానేసి, కొలెస్ట్రాల్ని తగ్గించుకుని మనం శక్తి పొందవచ్చు. అయితే కావాల్సిన శక్తి అన్నం కాకుండా అన్నానికి బదులుగా ప్రోటీన్ ద్వారా పొంది, ఆరోగ్యంగా ఉండొచ్చని ఆరోగ్య నిపుణులు సూచించారు. కాబట్టి, కొలెస్ట్రాల్ పెరిగి పోతోందన్నా, లేదంటే హార్ట్ ఎటాక్ రాకుండా ఉండాలన్నా వీటిని ఎక్కువగా తీసుకోవడం మంచిది. అన్నం మానేసి, క్యాలరీలు పొందాలని ఎనర్జీని పొందాలని అనుకునే వాళ్ళు వీటిని తీసుకోవచ్చు.

# సీతాఫలం గింజల్ని పారేస్తున్నారా.. ఇలా వాడండి?



సీతాఫలం గింజల్లో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. సీతాఫలంలో ఉండే కాల్షియం, ఫాస్పరస్ వంటి ఖనిజాలు ఎముకలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. బోన్స్‌ను స్ట్రాంగ్ గా ఉంచుతాయి.సీతాఫలం గింజల్లో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి జుట్టు కదుళ్లను బలోపేతం చేస్తాయి. సీతాఫలం గింజల్లోని విటమిన్ ఏ కంటిచూపును మెరుగుపరుస్తాయి. అయితే చాలా మంది సీతాఫలం తిని దానిలోని గింజల్ని పడేస్తుంటారు. కానీ వీటి గింజలతో బోలెడ్ లాభాలున్నాయి. ఈ పండు గింజలు జుట్టుకు మేలు చేస్తాయి. ఇందుకోసం సీతాఫలం గింజల్ని పగలగొట్టి కొబ్బరి ఆయిల్ లో వేసి వేడి చేయండి. తర్వాత జుట్టుకు రాసుకుని 30 నిమిషాలు టవల్ చుట్టి హెడ్ బాత్ చేస్తే హెయిర్ హెల్తీగా ఉంటుంది. నిగనిగలాడుతుంది. సీతాఫలం ఆయిల్ మార్కెట్ లో కూడా దొరుకుతుంది. ఇది వాడితే చుండ్రు సమస్య దూరం అవుతుంది. ఈ ఆయిల్ పాదాల పగుళ్ల వద్ద అప్లై చేస్తే సాఫ్ట్ గా తయారవుతాయి. సీతాఫలం పండు గింజల్లో ఉండే విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని, హెయిర్‌ను హెల్తీగా ఉంటాయి. జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. హెయిర్ తెల్లబడటం తగ్గుతుంది. పొడవుగా పెరుగుతుంది. ఫేస్ కు అప్లై చేస్తే ఈ ఆయిన్ చర్మం కాంతివంతంగా మెరిసిపోతుంది. పింపుల్స్ తగ్గుముఖం పడుతాయి. అంతేకాకుండా వృద్ధాప్య లక్షణాలు దూరం అవుతాయి. ఫేస్ పై ఇంతకుముందు ఉన్న నల్ల మచ్చలు తొలగిపోతాయి.

## స్నేక్ ఫ్రూట్ గురించి ఎప్పుడైనా విన్నారా? లాభాలు తెలిస్తే ఖంగుతినాల్సిందే?



స్నేక్ ఫ్రూట్ ఒక అద్భుతమైన పండు. ఇవి ఇండోనేషియాలో ఎక్కువగా పండుతాయి. మన శరీరానికి కావాల్సిన ఎన్నో పోషకాలు ఈ ఫ్రూట్‌లో ఉంటాయి. ఈ పండుతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఈ పండు కంటి చూపును మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా మెమొరీ పవర్ ను పెంచడంలో మేలు చేస్తుంది. స్నేక్ ఫ్రూట్‌లో ఉండే ఫైబర్ జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేస్తుంది. అజీర్ణం, మలబద్ధకం వంటి ప్రాబ్లమ్స్ ను తరిమికొడుతుంది. జలుబు, దగ్గు వంటివి కూడా నయమవుతాయి. స్నేక్ ఫ్రూట్ రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. స్నేక్ ఫ్రూట్ లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది తీసుకోవడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. స్నేక్ ఫ్రూట్ లో ఉండే అధిక పొటాషియం శరీరంలోని రక్తపోటును నియంత్రిస్తుంది. అలాగే మధుమేహం కంట్రోల్ లో ఉంటుంది. బ్లడ్ షుగర్ ఉన్నవారికి స్నేక్ ఫ్రూట్ ఎంతో మేలు చేస్తుందని చెప్పుకోవచ్చు. షుగర్ లెవల్స్ ను అదుపులో ఉంచుతుంది. ఈ పండు బరువు తగ్గడానికి ఎంతో మేలు చేస్తుంది. దీనిలో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. కాగా ఈజీగా వెయిట్ లాస్ అవ్వొచ్చు. ఇది శరీరంలోని కొవ్వును కరిగిస్తుంది.చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ముడతలు, పింపుల్స్ వంటి ప్రాబ్లమ్స్ దూరం అవుతాయి. స్నేక్ ఫ్రూట్‌లో ఉండే పొటాషియం, ఫైబర్ గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

## పుట్టగొడుగుల్లోని ఆ పోషకాలు..

# డైట్‌లో చేర్చుకుంటే జరిగే మార్పులివే..



ఆరోగ్యానికి మేలు చేసే ముఖ్యమైన ఆహారాల్లో పుట్టుగొడుగులు కూడా ఒకటి. వీటిలో బటన్ మష్రూమ్, షిటేక్, పోర్టోబెల్లో, రిషి వంటి పలు రకాలు ఉంటాయి. అయితే వీటిని తరచుగా తినడంవల్ల అందులోని పోషక విలువలు పలు వ్యాధులను దూరం చేస్తాయని ఆరోగ్య నిపుణులు చెప్తుం టారు. అయితే డైట్‌లో భాగంగా చేర్చుకున్నప్పుడు వాటివల్ల కలిగే హెల్త్ బెనిఫిట్స్ ఏమిటో ఇప్పుడు చూద్దాం. ఇమ్యూనిటీ పవర్ పెంచుతాయి : పుట్టగొడుగుల్లో బీటా - గ్లూకాన్, యాంటీ ఆక్సిడెంట్లు వంటి పోషకాలు ఉంటాయి. కాబట్టి వీటిని డైట్‌లో చేర్చుకోవడం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇన్‌ఫెక్షన్లు, వివిధ వ్యాధులతో పోరాడే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయి. అంతేకాకుండా వీటిలోని సెలీనియం అతి ముఖ్యమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి నొప్పి, మంట వంటి సమస్యలను నివారిస్తుంది.

జీర్ణ వ్యవస్థపై ప్రభావం : పుట్టగొడుగుల్లో ఫైబర్ కంటెంట్ ఫుల్లుగా ఉంటుంది.ఇది అధికబరువు, ఊబకాయం వంటి సమస్యలను దూరం చేయడంలో సహాయపడుతుంది. జీర్ణ వ్యవస్థను మెరుగు పరుస్తుంది. మలబద్ధకం,అజీర్తి, కడుపులో ఉబ్బరం, గ్యాస్ట్రిక్ వంటి ఇబ్బందులను నివారిస్తుంది.కడుపు నిండిన ఫీలింగ్‌కలిగించడంవల్ల అతిగా తినే అలవాట్లను కూడా నిరోధిస్తుంది. అలాగే మష్రూమ్స్‌లో ఉండే ప్రోటీన్లు కండరాల బలోపేతానికి చాలా ముఖ్యం. క్యాన్సర్ కణాల నిరోధకత : మష్రూమ్స్‌లో పాలీ శాకరైడ్స్, యాంటీ ఆక్సిడెం ట్లు ఉంటాయి. ఇవి క్యాన్సర్ కణాలకు వ్యతిరేకంగా పోరాడటంవల్ల ఈ వ్యాధి నివారణలో కీలకపాత్ర పోషిస్తాయని నిపుణులు చెప్తున్నారు. ఆహారంలో భాగంగా రెగ్యులర్‌గా తీసుకోవాలని నిపుణులు చెప్తున్నారు. రిషి, షీటేక్ వంటి పుట్టగొడుగు రకాల్లో క్యాన్సర్ నిరోధక గుణాలు ఉన్నట్లు ఇటీవల పరిశోధనల్లో కూడా తేలింది. కాబట్టి వీటిని తీసు కోవడం ప్రొస్టేట్, కోలన్, చెస్ట్ వంటి వివిధ రకాల క్యాన్సర్ల నివారణలో అద్భుతంగా సహాయపడతాయి.

## ఐ సైట్ తగ్గించుకోవడానికి ఇలా చేయండి..?

ప్రస్తుత రోజుల్లో చాలా మంది కంటిచూపు ప్రాబ్లమ్ తో సఫర్ అవుతున్నారు. దీనికి కారణం జీవన శైలిలో మార్పులే కారణమని చెప్పుకోవచ్చు. స్మార్ట్ ఫోన్లు కూడా ఓ కారణమే. ఇక ఈ మధ్యకాలంలో పిల్లల నుంచి పెద్దలు ఫోన్లకు బానిసవుతోన్న విషయం తెలిసిందే. డే అండ్ నైట్ మొబైల్స్‌లోనే మునిగితేలుతున్నారు. తిండి లేకున్నా ఉంటున్నారు కానీ ఒక్క నిమిషం ఫోన్ లేకపోతే శ్వాస కూడా తీసుకోలేకపోతున్నారు. ప్రజెంట్ అలాంటి పరిస్థితులే వచ్చాయి. కాగా ముఖ్యంగా పిల్లల కళ్లకే కాదు.. బ్రెయిన్ పై కూడా ప్రభావం చూపిస్తుందని తరచూ నిపుణులు చెబుతూనే ఉంటారు. ముఖ్యంగా కళ్లు బలహీనపడటానికి మెయిన్ రీజన్ చెడు జీవనశైలి. అలాగే ఆహారపు అలవాట్లు కూడా. అయితే కంటిచూపును మెరుగుపర్చుకోవాలంటే మీ దినచర్య, అలవాట్లలో పలు మార్పులు చేసుకోవాలంటున్నారు నిపుణులు. అవేంటో ఇప్పుడు చూద్దాం.. ప్రతి 20 నిమిషాలకొకసారి 20 సెకన్ల పాటు 20 అడుగుల డిస్టెన్స్ లో ఉన్న ఏదైనా వస్తువును చూడండి. దీంతో కళ్లకు విశ్రాంతిగా ఉంటుంది. అలాగే ప్రతిరోజూ 8గంటలు తప్పక నిద్రపోండి. అలాగే నాణ్యత గల ఫుడ్ తీసుకోవాలి. గింజలు, పండ్లు, ఆకుకూరలు, విటమిన్ ఎ, సి, ఇ వంటి పోషకాలు ఉన్న ఆహారాలు కంటిచూపును మెరుగుపరుస్తాయి. ప్రతిరోజూ తప్పకుండా శరీరానికి అవసరమైనంత వాటర్ తాగాలి. లేకపోతే బాడీ డీహైడ్రేట్ అవుతుంది. కాగా కళ్లను హైడ్రేట్ గా ఉంచడానికి వాటర్ తప్పక తాగాలి. దీంతో కంటి ప్రాబ్లమ్స్ కూడా రాకుండా ఉంటాయి. ప్రస్తుత రోజుల్లో చాలా మంది కంప్యూటర్ల ముందే పని చేస్తున్నారు.దీంతో సైట్ వస్తుంది.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI. NO: TELTEL/2023/88215